ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 02, జనవరి 2026 | 16 పేజీలు





## రైతులకు సరిపడా యూరియా నిల్వలు

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

జిల్లాలో అందుబాటులో 13 వేల 453 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్

యూరియా కొరత ఉంది అనే దుష్ప్రచారాలను రైతులు నమ్మవద్దు


యూరియా స్టాక్ పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్

2వ పేజీలో...

**ఖమ్మం క్రైం, ప్రభాతవార్త :** పెనుబల్లి తహశీల్దార్ శ్రీనివాసయాదవ్ బందిపోటులా మారారా అంటే జరిగిన జరుగుతున్న పర్యవసానాలు ఆ ఆరోపణకు ఊతమి స్తున్నాయి. చింతగూడెం రెవెన్యూ గ్రామ పరిధికి చెందిన సర్వే నెంబర్: 71/3/4 లో రెండున్నర ఎకరాల సర్కార్ భూమిని ఓ బడాబాబుకి దోచిపెట్టడం, రూ.కోట్ల విలువైన ఈ అవినీతిపై స్థానిక ప్రజల అనూహ్య తిరుగుబాటుతో తహశీల్దార్ అక్రమం వీధినపడ టమే కాకుండా.,ఆయనా.. ఆయనతో పాటు జిపిఓ రవికుమార్‌లపై ఉన్నతాధికార్లు గత్యంతరం లేని పరిస్థితుల్లో క్రమశిక్షణా చర్యలు తీసుకుని.,ప్రస్తుత పెనుబల్లి మండల రెవెన్యూ కార్యాలయానికి బద్రునాయక్‌ని ఇంచార్జిగా నియమించడం చకచకా జరిగిపోయాయి. ఇంతగా బరితెగించి నన్ను చేసేదేంటి నేను మోనార్క్‌ని అనుకుని పేట్రేగిపోయిన ఈ అవినీతి అధికారుల భాగోతమిలా ఉన్నది.

# పెనుబల్లిలో.. పెనుఅవినీతి

## బందిపోటుగా మారిన తహశీల్దార్



రూ.కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని దోచిపెట్టారు

పెద్ద ఎత్తున లంచాలు దండుకున్నట్లు ఆరోపణలు

జనం తిరుగుబాటుతో కదలిన యంత్రాంగం

శ్రీనివాసయాదవ్‌పై క్రమశిక్షణా చర్యలు

జిపిఓ మీద కూడా

ఇంచార్జిగా భద్ర నాయక్

సిగ్గు విడిచి ఉద్యోగానికి వెలకట్టుకున్నారా ? చింతగూడెం గ్రామ రెవెన్యూ సర్వే నెంబర్ దాఖలా 71/3/4లో 4 ఎకరాల ఖరీదైన భూమిని 2022 సంవత్సరంలో అప్పటి జిల్లా కలెక్టర్ "సీలింగ్" కింద

2వ పేజీలో...



# కంది పూసింది.. కాసింది

పినపాక నియోజకవర్గ ప్రతినిధి, ప్రభాతవార్త

జనవరి 1కంది చేను పంట పూర్తి కాలం 6 నెలలు...ప్రభుత్వ భూమిలో కంది చేను వేసి కబ్జా చేశారని అధికారులు గుర్తించి 6 నెలలు గడిచి పోయాయి... ఈ గదువులో కంది పూసింది...కాసింది..కోతకు కూడా వచ్చింది..కబ్జాదారులు దర్జాగా కందుల

అసలు కథ అక్కడే ఆగింది

2వ పేజీలో...

కౌంటర్ వేయటానికి కార్యాలయంలో ఫైల్ కదలనంటోంది

తప్పుడు పట్టా రద్దు అడ్డుకుంటుంది ఎవరు...?

సమాచారం ఇచ్చిన అధికారులకు సరిచేయటంలో ఎదురవుతున్న ఇబ్బంది ఏమిటి






2వ పేజీలో...

# రోడ్డు భద్రతపై విస్తృత ప్రచారం చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

కొత్తగూడెం, జనవరి 1 ప్రభాతవార్త: జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన రోడ్డు భద్రతకు సంబంధించిన పోస్టర్లు, ఫ్లెక్సీలను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం ఐడీఓసి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాల్సిన అవసరం

## పెనుబల్లిలో "పెను" అవినీతి

(మొదటి పేజీ తరువాయి..)

డిక్లేర్ చేసి, హద్దులూ నిర్ధారించారు. దీంతో అప్పటిదాకా వేరొకరి కబంధహస్తాల్లో చిక్కుకున్న ఈ ఆస్తికి విముక్తి కలిగింది. సదరు వ్యక్తి పట్టాదారు పాస్‌పుస్తకంలో ఈ విస్తీర్ణాన్ని "సైన్" కూడా చేయకుండా నిలిపివేశారనే విషయాన్ని ఇక్కడ మనం గుర్తు పెట్టుకోవాలి. 2022 నుంచీ దీని స్టేటస్ ఇలానే ఉంది. ఎవరైతే ఇదివరలో కబ్జా చేశారో వారికి ఫిజికల్ లేదా రికార్డు పొజిషన్లు రెండూ లేవు. జిల్లాకలెక్టర్ స్థాయి రెవెన్యూ ఉన్నతాధికారే ఈ ఏర్పాట్లు చేశారు. అప్పటినుంచి మూడేళ్ళపాటు ఎలాంటి అలికిడీ లేదు. కాగా శ్రీనివాసయాదవ్ తహశీల్దార్‌గా ఇటీవల వచ్చాక "సమాధిలోంచి దెయ్యాలు మళ్ళీ లేచాయి" ఆయన్ని లైన్లో పెట్టుకుని ఈ నాలుగు ఎకరాల్లోంచి ఓ రెండున్నర ఎకరాలకు దర్జాగా పట్టాదారు పాస్‌బుక్(డిజిటల్ సైన్) చేయించేశారు. ఇది అక్రమమని తెలిసినా., ఆ తహశీల్దార్ ఇంతగా తెగించడానికి ఎంత ధైర్యం కావాలి. 2022 లో జిల్లా కలెక్టరే ఈ ఆస్తిని ప్రభుత్వ ఖాతాకి మళ్ళించారనే కనీస జ్ఞానం ఆయనకు లేకున్నా.,తనవద్ద రికార్డులు ఉండవా ? వాటిని చూసుకోరా ? అన్నీ కరెక్ట్‌గా ఉన్న సందర్భాల్లోనే వంద వంకలు పెట్టి ప్రజల్ని ఏడిపించుకుతినే ఈ వ్యవస్థలో ఓ డిజిటల్ సైన్ చేసేప్పుడు దాని పూర్వాపరాలు సరిచూసుకోరా ? దీన్ని బట్టి చూస్తే బయట వస్తున్న ఆరోపణలు వాస్తవమనే అనుకోవాల్సి వస్తుంది. పెద్దఎత్తున లంచాలు చేతులుమారాయనేది ఆ ఆరోపణ.

**పిల్లి కళ్ళుమూసుకుని పాలు తాగితే...?**

ఎవరు చూస్తారులే.,అనుకున్నారేమో పాపం తహశీల్దార్ సార్. తెగించిపారేశారు. రూ.కోట్ల విలువైన భూమిని దోచిపెట్టారు. అందునా ఇప్పుడు దేవరపల్లి ఖమ్మం జాతీయ రహదారి (గ్రీన్‌ఫీల్డ్ హైవే) కి ఆనుకునే ఉందేమో మరింత డిమాండ్ పెరిగింది. భవిష్యత్తు మరింత ఆశాజనకం. దీంతో అవినీతికి దారులు ఏర్పడ్డాయి. కానీ కథ అడ్డం తిరిగింది. పిల్లి కళ్ళు మూసుకుని పాలు తాగుతూ తనను ఎవరూ చూడట్లేదనుకున్న సామెతలా అయింది వీళ్ల పని. ప్రజలు కనిపెట్టేశారు. పెద్దఎత్తున ఆందోళన మొదలెట్టారు. స్వయంగా కల్లూరు సబ్‌కలెక్టర్‌కే ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో తహశీల్దార్ శ్రీనివాసయాదవ్ ఆయనకు సహకరించిన జీపీఓ రవికుమార్‌లపై క్రమశిక్షణ చర్యలు ప్రహసనమయ్యాయి. ఈ అవినీతి వెనుక కుట్రకోణాన్ని ప్రభాతవార్త సీరియల్‌గా అందించనున్నది.

## రోడ్డు భద్రతపై విస్తృత ప్రచారం చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఉండన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను కట్టుబాటుగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, వాహనాల్లో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీట్‌బెల్ట్ వినియోగించాలని సూచించారు.

అలాగే మద్యం సేవించి వాహనాలు నడపరాదనే అంశంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రధాన కూడళ్లలో రోడ్డు భద్రతా సందేశాలతో కూడిన బ్యానర్లు, పోస్టర్లు, ఫ్లెక్సీలను ప్రదర్శిస్తూ సమర్థవంతమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, జిల్లా ఆర్టీఏ అధికారి జోషి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు మనోహర్, వెంకట పుల్లయ్య, తదితరులు, రవాణా శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు సరిపడా యూరియా నిల్వలు

ఖమ్మం జనవరి01, ప్రభాతవార్త :

సాగు చేసే రైతులకు సరిపడా యూరియా స్టాక్ జిల్లాలో అందుబాటులో ఉందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని!!జిల్లా కలెక్టర్!! అనుదీప్ దురిశెట్టి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేసేందుకు అన్ని మండలాల్లో సమగ్ర చర్యలు చేపట్టామని,!! మార్క్ ఫెడ్ ద్వారా యూరియా నిల్వలను ప్యాక్స్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు), ప్రైవేట్ డీలర్లకు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు.ప్రస్తుతం మన ఖమ్మం జిల్లాలో 13 వేల 453 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, ఇప్పటివరకు రైతులకు 22 వేల 472 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసినట్లు కలెక్టర్ తెలిపారు.!! యూరియా పంపిణీ సంబంధిత అంశాలలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, జిల్లా యంత్రాంగం, జిల్లా వ్యవసాయశాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తోందని, ఎటువంటి సమస్యలు ఉన్నా, మీ మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో!! పేర్కొన్నారు.!!

# భూ వివాదంలో వృద్ధురాలు దారుణ హత్య

### ఖమ్మం త్రీ టౌన్ లో దారుణ ఘటన



ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త ఖమ్మం:

ఖమ్మం నగరంలో గురువారం సాయంత్రం దారుణ ఘటన చోటు చేసుకుంది. ఇంటి ముందు కూర్చుని మిరపకాయల తొడిమలు తీస్తున్న వృద్ధురాలిని నడిరోడ్డుపైనే కత్తితో పొడిచి చంపాడు ఓ రౌడీషీటర్. ఈ ఘటన ఖమ్మంలోని త్రీ టౌన్ ప్రాంతంలో తీవ్ర కలకలం రేపింది. ప్రాథమిక సమాచారం ప్రకారం ఘటన పూర్వాపరాల్లోకి వెడితే..యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం నాతాళ్లగూడెనికి చెందిన మోటె రాములమ్మ (70), యాదగిరి దంపతులు బతుకుదెరువుకోసం ఖమ్మం వచ్చి బొక్కలగడ్డ ప్రాంతంలో జీవిస్తున్నారు.యాదగిరి సోదరులకు నాతాళ్లగూడెంలో ఐదెకరాల వ్యవసాయ భూమి ఉంది.

ఈ భూమిని యాదగిరి మరణానంతరం అతని భార్య రాములమ్మ తన కుమార్తె పేరు మీద రాసింది. సోదరుల్లో యాదగిరి పెద్దవాడు కావడంతో ఆయన మరణానంతరం రాములమ్మ ఈ భూమిని తన కూతురు పేరుమీద రాసినట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయంలో యాదగిరి సోదరుల వారసుల మధ్య గొడవలు కూడా జరుగుతున్నాయి. నేపథ్యంలోనే రాములమ్మ తనకు రాసిన ఐదెకరాల భూమిని ఆమె కూతురు సేద్యం చేసుకుంటుండడంతో యాదగిరి సోదరుల కుటుంబాల మధ్య వివాదం మరింత ముదిరింది. గ్రామ పెద్దలు ఈ విషయంలో ఇటీవలే పంచాయతీ నిర్వహించి, వివాదం పరిష్కారమయ్యేవరకు భూమిని ఎవరూ సేద్యం చేయవద్దని తీర్మానించారు. అయినప్పటికీ రాములమ్మ కూతురు మరోసారి భూమిని సేద్యం చేసింది.

ఈ భూమి విషయంలోనే రాములమ్మ మరిది కొడుకు శేఖర్ కూడా పంచాయతీకి దిగాడు. గురువారం సాయంత్రం రాములమ్మ తన ఇంటి ముందు కూర్చుని మిరపకాయల తొడిమలు తీస్తుండగా, శేఖర్ అక్కడికి వచ్చి భూవివాదంపై పెద్దమ్మ రాములమ్మతో వాగ్వాదానికి దిగాడు. ఈ సందర్భంగా ముందస్తుగానే తన వెంట తెచ్చుకున్న కత్తితో శేఖర్ రాములమ్మ ఊపిరితిత్తుల్లో బలంగా పొడిచాడు.

అనూహ్య ఘటనలో తీవ్రంగా గాయపడిన రాములమ్మ నడిరోడ్డుపై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది.ఘటనలో తనను నిలువరించే ప్రయత్నం చేసిన మహేష్ అనే వ్యక్తిని కూడా శేఖర్ తీవ్రంగా గాయపరిచాడు.

ఆ తర్వాత శేఖర్ త్రీ టౌన్ పోలీసులకు లొంగిపోయినట్లు సమాచారం. శేఖర్ పై త్రీటౌన్ పోలీస్ స్టేషన్ లో రౌడీషీట్ నమోదై ఉన్నట్లు కూడా సమాచారం. భూవివాదమే రాములమ్మ హత్యకు కారణంగా భావిస్తున్న త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్‌భద్రత నియామాలు తప్పక పాటించాలి

**- భద్రత మాసోత్సవాల్లో అవగాహన కల్పించాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

జనగామటౌన్, జనవరి 1 ప్రభాతవార్త :



ఈ నెలలో జరిగే జాతీయ రహదారి భద్రత మాసోత్స వాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్స వాల సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధించిన పోస్టర్‌ని గురువారం తన ఛాంబర్‌లో కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 1వ తేదీ నుండి 31వ తేదీవరకు అన్ని పాఠశాలల్లో రోడ్ సేఫ్టీ కార్యకలాపాలు నిర్వహించాలన్నారు.ప్రతీరోజు ఉదయం ప్రార్థన సమయంలో విద్యార్థులచే రోడ్ సేఫ్టీ ప్రతిజ్ఞ చేయించాలన్నారు.ఎంఈఓలు, సీహెచ్ఎంఎస్, సీఆర్‌పీఎస్ వారి పాఠశాల సందర్శనలో ఈ ప్రత్యేక కార్యక్రమాలను పరిశీలించాలన్నారు.పాఠశాల స్థాయిలో నిర్వహించిన ఈ కార్యక్రమాల డిజిటల్ డాక్యుమెంటేషన్‌ను రూపొందించి వాట్సప్ ద్వారా జిల్లా కార్యాలయానికి పంపాలన్నారు. రోడ్ ప్రమాదాలను నివారించేందుకు నిబంధనల విషయంలో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు.కొత్త వాహనాలు రిజిస్ట్రేషన్ చేసుకునేవారికి, డ్రైవింగ్ లైసెన్స్ పొందిన ప్రతివారికి రోడ్డు భద్రత నిబంధనలను తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణాశాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## టీఎన్‌జీఓ క్యాలండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

భూపాలపల్లి, జనవరి01, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా టీఎన్‌జీవో క్యాలండర్‌ను గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ ఆవిష్కరించారు. జిల్లా కేంద్రంలోని ఐడిఓసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు బూరుగు రవికుమార్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలండర్‌ను విడుదల చేసి ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు సురేందర్‌రెడ్డి, కోశాధికారి అన్వర్‌బేగ్, వైస్ ప్రెసిడెంట్ మురళీధర్‌రెడ్డి, రాజుకుమార్, కేంద్ర సంఘం సహ అధ్యక్షులు షఫీ సర్కార్, జ్ఞానేశ్వర్‌సింగ్, పట్టణ అధ్యక్షులు అరుణ్‌కుమార్, సాంబశివరావు, ప్రవీణ్‌కుమార్, కిరణ్‌కుమార్, జామాలుద్దీన్, దేవేందర్, వంశీ, శ్రీధర్‌రెడ్డి, సతీష్, జయప్రద, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# ఫుల్ తాగేశారు...!

**నూతన సంవత్సర వేడుకల్లో భూపాలపల్లి, ములుగు జిల్లాలో రికార్డ్ స్థాయిలో లిక్కర్ సేల్స్**

**డిసెంబర్ 31న ఒక్కరోజే. రూ.7కోట్ల లిక్కర్ సేల్స్**

**డిసెంబర్ నెలలో రూ.80 కోట్ల మందు తాగేసిన మందుబాబులు**

జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, జనవరి 1:

నూతన సంవత్సర వేడుకలు ఎప్పటిలాగే ప్రభుత్వంకు కాసుల పంట పండించాయి. జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలో డిసెంబర్ 31వ తేదిన ఒక్కరోజే రూ.7 కోట్ల విలువైన మద్యంను మందుబాబులు తాగేశారు. డిసెంబర్ నెల మొత్తంలో రెండు జిల్లాల్లోని 59 వైన్స్‌షాపుల్లో రూ. 80కోట్ల లిక్కర్ సేల్స్ జరిగినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. 2024 డిసెంబర్‌తో పోలిస్తే 2025 డిసెంబర్ నెలలో 40శాతం ఎక్కువగా మద్యం అమ్మకాలు జరిగాయి. 2024 డిసెంబర్‌లో రూ. 57కోట్ల విలువైన 58వేల లిక్కర్, 73వేల బీర్ల కేసులా అమ్మకాలు జరిగినట్లు సమాచారం. 2025 డిసెంబర్‌లో రూ. 80కోట్ల విలువైన 79 వేల లిక్కర్,70వేల బీర్ల కేసులా అమ్మకాలు జరిగాయి. లిక్కర్ సేల్స్ పెరగడంతో పాటు డ్రంకన్ డ్రైవ్ కేసులు కూడా అదే స్థాయిలో నమోదైనట్లు సమాచారం.

# తహశీల్దార్ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

తల్లాడ, జనవరి 01, ప్రభాతవార్త

తల్లాడ తహశీల్దార్ కార్యాలయంలో నూతన సంవత్సరాన్ని



పురస్కరించుకుని తహశీల్దార్ టి.కరుణాకర్‌రెడ్డి, డిప్యూటి తహశీల్దార్ సయ్యద్ రెహమాన్ కేక్ కట్ చేసి జీపీఓలకు, సిబ్బందికి తినిపించారు. ఈ నూతన సంవత్సరంలో రైతుల సమస్యలు పరిష్కారంతో పాటు ఉద్యోగుల పెండింగ్ బిల్లులు, పదోన్నతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్, ఖాజా మొయినుద్దీన్, జిపిఓలు వెంకట్, హనుమంతరావు, వెంకట కృష్ణ, మమత, నూర్జహాన్, ప్రమీల, వి. రమేష్, గురవయ్య, జే. రమేష్, రామాంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రామచంద్రాపురంలో చర్చిలకు స్వీట్లు పంపిణి

తల్లాడ, జనవరి 01, ప్రభాతవార్త

మండల పరిధిలోని రామానుజవరం గ్రామంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని చర్చిలకు సర్పంచ్ తోట రామారావు, ఉప సర్పంచ్ నునావత్ వెంకటేశ్వర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలలని కోరారు. ఈ కార్యక్రమంలో రేగళ్ళ రామారావు, భుక్యా బన్సీలాల్ పాల్గొన్నారు.



**అన్నారుగూడెంలో పంపిణీ....**

మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో చర్చిల్లో సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ సతీమణితో కలిసి చర్చి ఫాదర్లకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గొడ్ల నరసింహారావు, అమర్లపూడి భవాని, కె.కృష్ణ, కటుకూరి బాబు పాల్గొన్నారు

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో టిడిపి సత్తా చాటాలి

తల్లాడ, జనవరి 01, ప్రభాతవార్త

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో టిడిపి సత్తా చాటాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని పాత పినపాక గ్రామంలో టిడిపి స్థూపాన్ని ప్రారంభించిన అనంతరం గ్రామశాఖ అధ్యక్షుడు తేళ్ళపుట్ట వెంకటేశ్వర్లును సన్మానించారు. అనంతరం జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేయడం కోసం కార్యకర్తలు సిద్దంగా ఉండాలని, గ్రామాల్లో టిడిపి పటిష్టంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వనమా వాసు, సరికొండ శ్రీనివాసరాజు, దూపాటి భద్రరాజు, కొమ్మినేని రామయ్య, రావూరి రవి ప్రసాద్, నారపోగు ప్రసాద్, ఎండి. హఫీజ్, నల్లమోతు సత్యనారాయణ, సరస్వతి, రజని పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేను సన్మానించిన మండల నాయకులు

తల్లాడ, జనవరి 01, ప్రభాతవార్త

మండల పరిధిలోని కుర్నవల్లికి చెందిన మండల పరిషత్ మాజీ



ఉపాధ్యక్షులు అన్నెం కోటారెడ్డి, కుర్నవల్లి సొసైటీ డైరెక్టర్ పోతురాజు కోటయ్యలు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్‌ను బోకే అందజేసి సన్మానించారు. నూతన సంవత్సరంలో తమ గ్రామాన్ని అభివృద్ధిలో అగ్రభాగాన నిలపాలని విజ్ఞప్తి చేశారు.

# గొల్లగూడెం సర్పంచ్‌కు సన్మానం

తల్లాడ, జనవరి 01, ప్రభాతవార్త



మండల పరిధిలోని గొల్లగూడెం బాప్టిస్టు చర్చిలో సర్పంచ్ కోడూరి ఉమాదేవి, వీరకృష్ణ, ఉప సర్పంచ్ నాగలక్ష్మిలను సన్మానించారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని చర్చి ఆవరణలో సర్పంచ్ కుటుంబ సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి తినిపించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ దేవసహాయం పాల్గొన్నారు.

# మాజీ జిల్లా కాంగ్రెస్ నేత పువ్వాళ జన్మదిన వేడుకలు

కారేపల్లి జనవరి 1 ప్రభాతవార్త

మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ జన్మదిన వేడుకలు గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మేదరి రాజా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోఎతం చేయడంతో పాటు నేతలను సమన్వయ పరుస్తూ కాంగ్రెస్ పార్టీకి ఎదురులేదని నిరూపించిన వ్యక్తి అని కొనియాడారు. మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు అడ్డగోడ ఐలయ్య తోటకూరి రాంబాబు రామచందర్ బిక్కులాల్ సొసైటీ మాజీ చైర్మన్ ఈసాల నాగేశ్వరరావు సింగరేణి సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ టోనీ భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోతు హీరా లాల్ తాజుద్దీన్ షఫీ పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

# గుండెపోటుతో హార్వెస్టర్ వ్యాపారి మృతి

తల్లాడ, జనవరి 01, ప్రభాతవార్త



మండల పరిధిలోని అన్నారుగూడెంకు చెందిన దొడ్డా నరేందర్ అనే యువకుడు హోటల్లో టిఫిన్ చేస్తూ గుండెపోటుకు గురై మృతిచెందడంతో గ్రామంలో విషాదం నెలకొంది. గ్రామంలో హార్వెస్టర్ ద్వారా వరి కోత కోయిస్తూ రైతులతో సౌమ్యంగా ఉండే రవీందర్ నూతన సంవత్సరం రోజు మిత్రుడితో కలిసి తల్లాడకు సమీపంలోని హోటల్ వద్ద టిఫిన్ చేస్తుండగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతిచెందారు. దీంతో అన్నారుగూడెంలో విషాదం నెలకొంది.

# కోడిపందాల స్థావరంపై పోలీసుల మెరుపు దాడి..

## ll మంది పందెం రాయళ్లు అరెస్ట్

ములకలపల్లి , జనవరి 1 ప్రభాతవార్త :

ములకలపల్లి మండలంలో సంక్రాంతి ముందే కోడిపందాల జోరు మొదలైంది. మండల పరిధిలోని పాత గుండాలపాడు పంచాయతీ చలమన్న నగర్‌లో గురువారం పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించి కోడిపందాల స్థావరాన్ని ఛేదించారు. ఈ దాడుల్లో పోలీసులు 11 మందిని అరెస్ట్ చేయడంతో పాటు భారీగా నగదు, వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.కమలాపురంపంచాయతీ పరిధిలోనిచలమన్న నగర్ శివారులో రహస్యంగా కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. దీనిపై స్పందించిన పోలీసులు బృందాలుగా విడిపోయి ఒక్కసారిగా ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టారు. పోలీసులను చూడగానే పందెం రాయుళ్లు పరారయ్యే ప్రయత్నం చేసినప్పటికీ, చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులు 11 మందిని పట్టుకున్నారు.స్వాధీనం చేసుకున్న సొత్తు,అరెస్టయిన వారి వద్ద నుండినగదు 19 వేల రూపాయలు,10 పందెం కోళ్లు,3 మోటార్ సైకిళ్లు6 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై మధు ప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ మధు ప్రసాద్ మాట్లాడుతూ..మండలంలో జూదం, కోడిపందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షి ంచేది లేదని హెచ్చరించారు. గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా చట్టప్రకారం కఠినంగా శిక్షి స్తామని తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# కామేపల్లిలో ఘనంగా న్యూఇయర్ వేడుకలు

## స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్న మండల వాసులు

కామేపల్లి, జనవరి 1 ప్రభాతవార్త:

కామేపల్లి మండల వ్యాప్తంగా గురువా రం న్యూఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.నూతన సంవత్సరంను పురస్కరించుకుని ఒకరికొకరు పరస్పరం శుభాకాంక్షలు తెలిపారు.స్వీట్లు,కేక్ లు పంపిణీ చేసి సందడి చేసారు.వివిధ ఆలయాల్లో,మందిరాల్లో చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనా కార్యక్రమాలు నిర్వహించారు.కొత్త సంవత్సరం లో అన్ని విధాలుగా తమకు మేలు జరగాలని,ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ప్రజలు వేడుకున్నారు.గత ఏడాదితో పోలిస్తే ఈ ఏదాది వేడుకల ప్రాధాన్యత కొంత పెరి గింది.కామేపల్లి ఆర్ సిఎం చర్చిలో నిర్వ హించిన వేడుకలలో విచారణ గురువులు రెప.జి.ప్రవీణ్ కుమార్,పంతులు ఎస్.వీర భద్రం,శీలపాక శేషయ్య,చిలుముల ఆనం దరావు, మార్కపూడి రాంబాబు,శీలపాక మహేష్,బుట్టి గోపి,బుట్టి నాగరాజు,చిప్పలపల్లి మార్కు, ఏసు పాదం,మాగంటి సందీప్,చిక్షం, సునీత,చిలుముల ఉపేం ద్రమ్మ,మాగంటి నాగమణి, నాగలక్షి ్మ,కు రం రాంబాయమ్మ,మేదర లక్షి ్మ, తేలూరి కురపమ్మ,సైదమ్మ,షాహినా, కుమారి, ప్రమీల, సునీత, మాధవి, అలివేలు,ఉష, మహేష్, రాకేష్, రమేష్, వెంకటి, సత్యవతి, చిప్పలపల్లి వెంకటేశ్వర్లు,జాస్మి తదిత రులు పాల్గొన్నారు.



# మందేసి చిందేయరా... అడ్డొస్తే తన్నేరా

- అన్న చందంగా బడా బట్టల షాపు బాపు నిర్వాకం
- భయభ్రాంతులకు గురైన చుట్టుపక్కల షాపు యజమానులు



భద్రాచలం టౌన్, ప్రభాతవార్త : మందేసి చిందేయరా... అడ్డొస్తే తన్నారా అన్న చందంగా తయారైంది భద్రాచలం పట్టణంలోని యూబీ రోడ్డు లో గల బడ బట్టల షాపు యజమాని బాపు ( తండ్రి ) నిర్వాకం. బుధవారం అర్ధరాత్రి డిసెంబర్ 31 వ తారీకు తరుణంలో యుబి రోడ్డు లో గల కాంగ్రెస్ పార్టీలోని కీలక నాయకుడుకు చెందిన బట్టల షాపు ఉండగా దాని పక్కనే బ్రేకరి కూడా ఉంది. దీంతో నూతన సంవత్సరం కావడంతో అనేకమంది స్వీట్స్, కేకు కొనడానికి వచ్చిన వాళ్ళు బ్రేకరి ముందు పార్కింగ్ ను మించి బట్టల షాపు ఎదురుగా కూడా పార్కింగ్ చేస్తున్నారనే ఉద్దేశంతో అర్ధరాత్రి బట్టల షాపు యజమాని తండ్రి తప్ప తాగి బ్రేకరి యజమానిమీదకు గొడవకు వెళ్ళినట్లు సమాచారం. ఆయన వాడిన పరుష పదజాలం వినడానికి కూడా ఇబ్బందిగా ఉందని చుట్టుపక్కల షాపులకు చెందిన యజమానులు, సిబ్బంది తెలుపుతున్నారు. కొందరు ఆపడానికి ప్రయత్నించిన ఆగకుండా వెళ్లిన బట్టల షాప్ యజమాని తండ్రి ప్రవర్తనను చూసి చుట్టుపక్కల షాపుల యజమానులు భయభ్రాంతులకు గురయ్యారు. ఎంత రాజకీయ అండదండలు ఉంటే మాత్రం మరి ఇంత బరితెగింపు అంటూ ముక్కున వేలేసుకున్నారు.

## సాయి మందిరంలో నూతన సంవత్సర వేడుకలు

- లక్ష రూపాయల విరాళం



భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త : జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయి బాబా వారి మందిరంలో జనవరి 1 గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం బాబాకు అభిషేకం, నూతన వస్త్రాలు స్వర్ణ ఆభరణాలు ధరింప చేసి హారతి పాదారు. నూతన సంవత్సర సందర్భంగా బాబా ఆలయం మొత్తం ప్రత్యేక పూల అలంకరణ మరియు మధ్యాహ్నం వచ్చిన భక్తులందరికీ సుమారు 1400 మందికి భోజనం మొత్తం ఖర్చు లక్ష రూపాయలు భద్రాచలం వాస్తవ్యులు ఉంగరాల వెంకట్రావు లక్ష్మీ దంపతులు వారి కుమారుడు సాయి దీప్ పుట్టినరోజు పురస్కరించుకొని అందించారు. ఉదయం నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు బాబా వారిని దర్శించుకున్నారు పూల అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కొమ్మనాపల్లి ఆదినారాయణ కోశాధికారి గొర్ల వెంకటేశ్వరరావు దాతను శాలువాతో సత్కరించి బాబా వారి చిత్రపటం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కార్పెంటర్ల సంఘటితంగా పని చేయాలి...




భద్రాచలం టౌన్, ప్రభాతవార్త : నూతన సంవత్సర సందర్భంగా ఇండస్ట్రియల్ ఏరియా లోని అను గోజు వుడ్ వర్క్స్ అండ్ యు పి వి సి వర్క్ షాప్ లో శ్రీ వెంకటేశ్వర కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ సమావేశం గురువారం జరిగింది. ఈ యొక్క సమావేశానికి యూనియన్ గౌరవ సలహాదారులు బొడ్డోజు శ్రీను అధ్యక్షతన జరిగగా.. అందులో భాగంగా న్యూ ఇయర్ వేడుకలు పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. యూనియన్ గౌరవ అధ్యక్షులు అనుగోజు నరసింహా చారి మాట్లాడుతూ యూనియన్ నాయకులు కార్యవర్గ సభ్యులు సర్వ సభ్యులు సంఘటితంగా పనిచేసే ఆర్థిక సహాయం చేసి త్వరగా యూనియన్ ఆఫీస్ నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా సభ్యులందరూ వెల్ఫేర్ కార్డును నమోదు చేసుకోవాలని తెలియజేశారు. కార్డు వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి అని కార్డు రాయించుకునే విషయం నిర్లక్ష్యం చేస్తే అది మన కుటుంబ సభ్యుల్ని నిర్లక్ష్యం చేసినట్టు అవుతుందని అన్నారు. కార్యవర్గ సభ్యులు చరువ తీసుకొని సర్వ సభ్యులందరితో సభ్యత్వాలు కట్టించి వెల్ఫేర్ బోర్డు ఇప్పించవలసిందిగా కోరారు. యూనియన్ అధ్యక్షులు మధు మాట్లాడుతూ గత సంవత్సరం చేసిన యూనియన్ అభివృద్ధి గురించి సభ్యులందరి సహాయ సహకారాలు గురించి హెల్ప్ పూర్తి ద్వారాగా లబ్ధి పొందిన వారి గురించి గుప్తంగా వివరించారు. అంతేకాకుండా సభ్యులు ఎవరైనా అకస్మాత్తుగా మరణిస్తే వారికి తక్షణమే దాన సంస్కారాలు నిమిత్తం ఐదు వేల రూపాయలు అందించమని అదే పద్ధతి ఇకముందు కూడా కొనసాగుతుందని హామీ ఇచ్చారు. ఈ యొక్క సహాయ సహకారాలకి సహకరించిన యూనియన్ కార్యవర్గ సభ్యులకు సర్వ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. సీనియర్ కార్యవర్గ సభ్యుడు అరటి కట్ల రాము మాట్లాడుతూ చనిపోయిన వారికి ఆర్థిక సహాయములు భాగంగా నేను గత సంవత్సరం ప్రతివారికి 500 రూపాయలు ఇచ్చేవాడిని ఇకనుంచి నా వంతుగా 1000 రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా హెల్ఫేర్ బోర్డు లోని కార్డులు నా సొంత దబ్బులతో నా తోటి కార్పెంటర్లకు నమోదు చేయిస్తారని హామీ ఇచ్చారు. యూనియన్ ఆఫీస్ నిర్మాణం కొరకు తాళ్ల బత్తుల బంగార్రాజు కుమారుడు శివ రూ.2000లు ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా మున్నాసుల వీరబాబు1116 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈనెల కూడా యదావిధిగా డ్రా తీయడం జరిగింది. అనుపోజు మహేష్ కి డ్రా తగిలింది. ఈ యొక్క బహుమతి వాటర్ ఫిల్టర్ కాకరపర్తి త్రిమూర్తులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి కడార్ల రాము, కార్యవర్గ సభ్యులు అనుగోజు శ్రీను, కడకుదురు హరిబాబు, సీనియర్

## పంచాయతీ అభివృద్ధి కోసం ప్రార్ధనలు

- పలు చర్చిలకు కేక్ లు అందజేత మేజర్ పంచాయతీ పాలకవర్గం
- ప్రత్యేక ప్రార్ధనలు చేసిన సర్పంచ్ ఉప సర్పంచ్ సామ్రాజ్యం కృష్ణ



చర్ల, జనవరి 1 ( ప్రభాతవార్త ) : పంచాయతీ అభివృద్ధి పథంలో నడవాలని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పూజారి సామ్రాజ్యం ఉప సర్పంచ్ కాపుల కృష్ణార్జున్ రావు వార్డు సభ్యులు చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు చేసారు. పంచాయతీ పరిధిలోని బస్టాండ్ రోడ్ నందుగల బైబిల్ మిషన్ చర్చి లక్ష్మీకాలనీ లూదరన్ చర్చి సమృద్ధి జీవమందిరం ఎబినేజర్ చర్చి ఏసుప్రభు ప్రార్ధనా మందిరం బిలీవర్స్ చర్చి లెనిన్ కాలనీ చర్చిలలో ప్రార్ధనలు చేసారు. ఫాస్టర్లు ఏసుజీవం ఆనందరాజు యోహాన్ మీసాల లక్ష్మణ్ మేకల ప్రభుదాస్ జాషువా పూజారి లక్ష్మీనారాయణలు సర్పంచ్ ఉపసర్పంచ్పాలకవర్గ సభ్యులను దీవించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పూజారి సామ్రాజ్యం ఉప సర్పంచ్ కాపుల కృష్ణార్జున్ రావులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా చర్చిలకు కేక్ లను కట్ చేసారు. అనంతరం ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి ఫాస్టర్ల ఆశీర్వాదం తీసుకున్నారు. పంచాయతీల పాలన సజావుగా సాగి అభివృద్ధి దిశగా పయనించాలని ఏసుక్రీస్తును వేడుకున్నారు. ఎటువంటి ఆటంకాలు కలగకుండా న్యాయ పాలనతో ప్రజలకు మేలు జరగాలని ప్రార్థించారు. తమకు ఓటువేసి గెలిపించిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా చర్చిల పాస్టర్లు సర్పంచ్, ఉపసర్పంచ్ లను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు పాసిగంటి సంధ్య, కట్టం కన్నారావు, కుక్కదపు రాజేశ్వరి, కేసరి నవీన, కల్లూరి మహేంద్ర, వేల్పుల శివకృష్ణ, మచ్చ రాణి, యాలం రమేష్, ముత్యాల శివప్రసాద్, పలక పుష్పావతి, వరదల వరలక్ష్మీ, పొడుపుకంటి సమ్మక్క, గుండేపూడి భాస్కరరావు, సింగా సంతోష్, కట్టం స్పందన లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లి శ్రీకాంత్, ఆలం శివ, మహేష్, పండు, శీలం సాగర్, కొర్ల మోహన్ రావు పాల్గొన్నారు.




## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రగ్గులు, డ్రస్ మెటీరియల్ పంపిణీ

- పంపిణీ కార్యక్రమం ప్రారంభించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

భద్రాచలం ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో చేపట్టిన రగ్గులు మరియు డ్రస్ మెటీరియల్ పంపిణీ కార్యక్రమాన్ని గురువారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వారి ఆధ్వర్యంలో మారుమూల గిరిజన గ్రామాలలో పేద గిరిజనులకు 200 బ్లాంకెట్లు (రగ్గులు), 250 టార్పాలిన్లు, 700 మందికి డ్రెస్ మెటీరియల్స్ను సుమారు రూ.10లక్షల విలువ గల వస్తువులను పంపిణీ చేయు కార్యక్రమాన్ని గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ప్రారంభించారు. ఇట్టి పంపిణీ చర్ల మండలంతో పాటు భద్రాచలం డివిజన్లోని గిరిజన గ్రామాల్లో పేదలకు పంపిణీ చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ జిల్లా కోఆర్డినేటర్ డా.ఎస్. ఎల్. కాంతారావు కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కు ధన్యవాదాలు తెలుపుతూ మాట్లాడారు. ఈ బ్లాంకెట్(రగ్గులు), టార్పాలిన్లు, డ్రస్ మెటీరియల్స్ను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ స్టేట్ ద్వారా వచ్చినాయని, ఖీఅభయఖీ ఫౌండేషన్ హైదరాబాద్ వారు వీటిని సమకూర్చారని, రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యదర్శి ఎ. శ్రీరాములు వీటిని అందజేశారని, వీరి సూచనల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.ఎస్. ఎల్.కాంతారావు, వై.సూర్యనారాయణ, జి. రాజారెడ్డి, డా.వి. కామేశ్వరరావు, ప్రొఫెసర్.పి.పద్మ, ఆరుద్ర సత్యనారాయణ, ఆదినారాయణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వెంటిలేటర్పై ఉన్న సాయికి వసుధ చేయూత

- రూ.50,000 ఆర్థిక సహాయం అందజేత



సారపాక ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదంలో గాయపడి వెంటిలేటర్ పై ప్రాణాపాస్థితిలో చికిత్స పొందుతున్న సారపాక కు చెందిన సాయికి వసుధ ఫౌండేషన్ ఆర్థిక చేయుత అందించింది. ఇటీవల శబరిమల యాత్ర ముగించుకుని తిరిగి ప్రయాణంలో త్రివేండ్రం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అక్కడి వైద్యశాలలో చికిత్స పొందుతున్న సాయి కి ఆర్థిక చేయూత అందించాలని వారి కుటుంబ సభ్యులు వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజును కోరారు. ఈ క్రమంలో సానుకూలంగా స్పందించిన ఆయన వసుధ ఫౌండేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ శ్రీనివాసరాజును ఆర్థిక సాయం అందించాలని సూచించారు. ఈ నేపథ్యంలో సాయి తండ్రి కృష్ణమూర్తికి భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఇంజనీరింగ్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి. రవీంద్రనాథ్ చేతుల మీదుగా చెక్కును అందజేశారు. సందర్భంగా తమ కుమారుడి వైద్య చికిత్స కోసం రూ 50000 ఆర్థిక సాయం అందించిన వసుధ ఫౌండేషన్ చైర్మన్ వెంకటరామరాజుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వసుధ ఫౌండేషన్ సభ్యులు వేణు రాజ్, తేజ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు



**జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 1:**
ఏఐటియుసి అనుబంధ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. నూతన సంవత్సర కేక్ ను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి చంద్ర నరేంద్ర కుమార్ పాల్గొని మాట్లాడారు. కార్పోరేట్ సంస్థలకు అనుకూల, ప్రజావ్యతిరేక విధానాల కారణంగా అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ధరల పెరుగుదల, విద్య, ఆరోగ్య రంగాల ప్రైవేటీకరణ ప్రజల జీవనంపై తీవ్రమైన ప్రభావం చూపాయని అన్నారు. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకు, కార్మిక, రైతు వ్యతిరేక చట్టాల రద్దుకు, సామాజిక న్యాయం సాధనకు పోరాటాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజల ఐక్యతతోనే సమానత్వం, న్యాయం, సమసమాజ నిర్మాణం సాధ్యమని విశ్వసిస్తూ ప్రజా పోరాటాలకు కొత్త సంవత్సరం కలిసి వస్తుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా నాయకులు కంచర్ల రాజు, వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య లలిత, నాయకులు రాజ్యం, స్రవంతి, విజయ, సుభద్ర, లలిత, సరోజ, సావిత్రి తదితరులు పాల్గొన్నారు

# వృద్ధాశ్రమంలో నూతన సంవత్సర వేడుకలు



**అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 01:**
ఆరిఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమంలో నూతన సంవత్సరం సందర్భంగా అశ్వాపురం మండల ఎం పి ఓ ముత్యాలరావు ఆశ్రమాన్ని సందర్శించి వృద్ధులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసి వృద్ధులకు స్వీట్లు పాలు పండ్లు అందజేసి ఆశ్రమంలో కేక్ కట్ చేసినారు ఎన్నో ఏళ్ల నుంచి నూతన సంవత్సరం జరుపుకున్నప్పటికీ ఈరోజు వృద్ధుల మధ్యన ఇలా కేక్ కట్ చేయడం మరిచిపోలేనిది అని సంతోషం వ్యక్తం చేసినారు ఈ కార్యక్రమంలో ఎం పిఒ ముత్యాల రావు, మండల పరిషత్ యుడిసి ఆర్ పద్మ, అమ్మగారిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి అజారుద్దీన్ ఎంపీడీవో ఆఫీస్ అటెండర్ మరియు గ్రామ పంచాయతీ గుమస్తా ప్రశాంత్, ఆశ్రమ నిర్వాహకురాలు షహనాజ్ బేగం, మెహరాజ్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే ను కలిసి శుభాకాంక్షలు తెలియచేసిన సర్పంచ్



**అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 01 :**
నూతన సంవత్సరం సందర్భంగా మల్లెలమడుగు సర్పంచ్ మచ్చా నరసింహారావు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా వారిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తూము వీర రాఘవులు ఆవుల రవి, రాగం మల్లయ్య, బచ్చు వెంకటరమణ, పిట్టా ప్రశాంత్, సామకూరి వెంకన్న, వద్దం నరసింహారావు, బేతం బాబు, గొడ్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు



**అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 01 :**
మొండికుంట బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగినాయి. ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ కొల్లుమల్లారెడ్డి ఈ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులందరికీ, గ్రామ పంచాయతీ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు పాటి మన్మధ రెడ్డి, ఉపసర్పంచ్ చలమల్ల శివారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కాసరబాద రాములు, యాంగలి బిక్షంరెడ్డి, మిట్టకంటి వెంకటరెడ్డి, బీసీ సెల్ నాయకుడు శివ్వారపు డాక్టర్ బాబు, సోమా శ్రీధర్ రెడ్డి, డేరంగుల వెంకన్న, శేఖర్, తాళ్లూరి శ్రీను, అంబటిక్రర శ్రీను, మేడిపల్లి రాజేష్, పసుల లింగయ్య, దారపు శ్రీను, బొడ్డోజు రామాచారి, పాయం సీతారాములు, ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 3న మధిర లో సిపిఎం నిరసన కార్యక్రమం

## - హాజరుకానున్న రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ



**మధిర జనవరి 1 ప్రభాతవార్త :**
మధిర నియోజకవర్గం పరిధిలో సిపిఎం నాయకులు కార్యకర్తలపై భౌతిక దాడులు అక్రమ కేసులకు నిరసనగా జనవరి 3న నగర పట్టణంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించనున్నట్లు ఆ పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు తెలిపారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇటీవల కాలంలో జరిగిన పంచాయతీ ఎన్నికల తరువాత సిపిఎం పార్టీ కార్యకర్తల పైన నాయకుల పైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దాడి చేయడం వారే తిరిగి సిపిఎం పార్టీ కార్యకర్తలపై కేసులు బనాయించడం హత్యాయత్నం వంటి తీవ్రమైన నేరాలు మోపి సిపిఎం పార్టీ కార్యకర్తలను జైలుకు పంపించడం నియోజకవర్గం లో పోలీస్ శాఖ వారికి ఇదే ప్రధాన కర్తవ్యం గా మారిందన్నారు. ఎక్కడ చట్టాన్ని చట్టంగా అమలు చేయకుండా అధికార పార్టీ కి చెందిన నాయకుల ఆదేశాలే తప్ప వాస్తవాలను గమనించే పరిస్థితులు లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. చింతకాని మండలం పాతర్ల పాడు గ్రామంలో సిపిఎం నాయకులు స్వామినేని రామారావు హత్య చేసిన నిందితులను అరెస్టు చేయకపోగా తప్పుడు ప్రచారాలు చేస్తూ వారి కుటుంబ సభ్యులను మరింత వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో జరిగిన సంఘటనలతో సంబంధం లేకుండా వాస్తవాలతో సంబంధం లేకుండా గ్రామాలలో సిపిఎం కార్యకర్తలపై అడ్డగోలుగా దాడి చేస్తూ తప్పుడు కేసులు బనాయిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న ఈ విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం మధిర డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన కు పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ హాజరుకానున్నారని నియోజకవర్గంలోని ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు మండల కార్యదర్శి మందా సైదులు పట్టణ కార్యదర్శి పడకంటి మురళి డివిజన్ నాయకులు పాపినేని రామ నర్సయ్య తెల్లప్రోలు రాధాకృష్ణ పాల్గొన్నారు.

# రేపు జాబ్ మేళా నిర్వహణ

## - జిల్లా ఉపాధి కల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్

**ఖమ్మం, జనవరి 01, ప్రభాతవార్త :**
జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు వరుణ్ మోటార్స్, ఖమ్మం నందు ఉద్యోగాలు కల్పించుటకు జనవరి 3న శనివారం జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వరుణ్ మోటార్స్, ఖమ్మం సంస్థలో 105 సేల్స్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు, 5 టెక్నీషియన్, 2 ట్రైనీ డెంటర్, 6 టెలి కాలర్ సర్వీస్ (మహిళలు మాత్రమే), 5 సర్వీస్ అడ్వైజర్, 1 వారంటీ కో ఆర్డినేటర్, 1 స్పార్స్ పికర్, 5 సెక్యూరిటీ, 3 వాటర్ వాషర్ పోస్టులు ఖాళీ ఉన్నాయని తెలిపారు. సేల్స్ ఎగ్జిక్యూటివ్ కు ఏదైనా డిగ్రీ, టెక్నీషియన్ పోస్టులకు ఐటిఐ, టెలి కాలర్ సర్వీస్, స్పార్స్ పికర్, సెక్యూరిటీ పోస్టులకు ఇంటర్ /డిగ్రీ, ట్రైనీ డెంటర్ కు పదవ తరగతి/ఇంటర్, సర్వీస్ అడ్వైజర్, వారంటీ కోఆర్డినేటర్ పోస్టులకు డిప్లమా/బీటెక్ విద్యార్హతలు కలిగి ఉండాలని అన్నారు. ఆసక్తి ఉన్నవారు జనవరి 3న శనివారం తమ సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో వరుణ్ మోటార్స్, ప్రగతి స్కూల్ ఎదురుగా, ఇండస్ట్రియల్ ఏరియా, ఇల్లందు రోడ్, ఖమ్మం నందు నిర్వహించు జాబ్ మేళాకు హాజరు కావాలని, మరిన్ని వివరాలకు 9281107531 ఫోన్ నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ట్రాన్స్ జెండర్ పర్సన్స్‌కు సబ్సిడీ రుణాల దరఖాస్తుల స్వీకరణ


**కొత్తగూడెం టౌన్, జనవరి 1 ప్రభాతవార్త:**



జిల్లాలోని ట్రాన్స్ జెండర్స్ కి ఆర్థిక పునరావాస పథకం కింద ఒక్కొక్క యూనిట్ కి రూ. 75,000 చొప్పున మొత్తం 8 యూనిట్ లకు 100 శాతం సబ్సిడీ రుణాల కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లేనినా తెలిపారు. కావున జిల్లాలోని అర్హులైన ట్రాన్స్ జెండర్స్ పర్సన్స్ వెబ్ సైట్ నుండి దరఖాస్తు ఫారం డౌన్ లోడ్ చేసుకొని సంబంధిత అన్ని ధృవ పత్రాలతో దరఖాస్తునీ కింద తెలిపిన ధ్రువపత్రాలతో ఈ నెల 13 వ తారీఖు లోపు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం, మహిళలు, పిల్లలు, దివ్యాంగుల వయోవృద్ధుల, మరియు ట్రాన్స్ జెండర్స్ శాఖ, కలెక్టరేట్ కాంప్లెక్స్ , రూమ్ నెంబర్ జి 1 నందు సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి తెలిపారు. వివరాలకు 6301981960, 8331006010 నంబర్లను సంప్రదించగలరు. అర్హతలు:1. సదరు ట్రాన్స్ జెండర్ వ్యక్తికి సంబంధిత కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ జారీ చేసిన గుర్తింపు పత్రం మరియు గుర్తింపు కార్డు ఉండాలి. 2. వయస్సు 18 నుండి 55 సంవత్సరాల మధ్య ఉండాలి. 3. వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలలో రూ. 1.50 లక్షలు మరియు పట్టణ ప్రాంతాలలో రూ. 2.00 లక్షలకు మించకూడదు. 4. అభ్యర్థులు గత (5) సంవత్సరాలలో వికలాంగుల సంక్షేమ శాఖ నుండి గానీ, మరే ఇతర శాఖ నుండి గానీ లేదా ఏదైనా ప్రభుత్వ సంస్థ నుండి గానీ సబ్సిడీని పొంది ఉండకూడదు. 5. ఒక కుటుంబానికి (5) సంవత్సరాలలో కేవలం ఒక స్వయం ఉపాధి పథకానికి మాత్రమే పరిమితం చేయబడుతుంది. 6. ఈ పథకాన్ని పొందిన లబ్ధిదారులు తదుపరి (5) సంవత్సరాల వరకు అటువంటి పథకం కింద ఏ ప్రయోజనానికి అర్హులు కారు. 7. సాంకేతిక అర్హతలు ఉన్న మరియు/లేదా సంబంధిత కార్యకలాపంలో గణనీయమైన అనుభవం ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. 8. ఏదైనా యూనిట్ కోసం శిక్షణ పొందిన అభ్యర్థికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. 9. విద్యార్హత పత్రములు ఏవైనా మరియు (02) పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు.

# మధిర ఆర్టీసీ డిఎంగారామయ్య

**మధిర జనవరి 1 ప్రభాతవార్త:**



మధిర ఆర్టీసీ డిపో మేనేజర్ గా ఆర్ రామయ్య గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ డిఎంగా విధులు నిర్వహించి డి. శంకర్ రావు మియాపూర్ కు బదిలీ బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన డిపో మేనేజర్ మాట్లాడుతూ ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండ బస్సులను నడుపుతూ, మధిర డిపో ను మరింత లాభాల బాటలోకి తీసుకువెళ్లేందుకు డ్రైవర్లు కండక్టర్లు ఇతర సిబ్బంది అన్ని విభాగాల యంత్రంగాలతో కలిసి సమన్వయంతో డిపోను లాభాల బాటలోకి తీసుకు వెళ్లడంతో పాటు ప్రయాణికులకు పూర్తిస్థాయిలో సేవలను అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

## - ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 1:**
నూతన సంవత్సర వేడుకలను మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. బుధవారం అర్ధరాత్రి కొత్త సంవత్సర సమయం ప్రవేశంతోనే సంబరాలు మొదలయ్యాయి. మండల కేంద్రంతో పాటు పాపకొల్లు, పడమట నరసాపురం, కాకర్ల, బేతాళపాడు, కరివారిగూడెం వలు గ్రామాల్లో రాత్రి యువకులు బాణాసంచాలు కాల్చి కొత్త సంవత్సరం సంబరాలను ఉత్సాహభరిత వాతావరణంలో జరుపుకున్నారు. తెల్లవారుజాము నుంచే మండలంలోని గ్రామాల్లో ఆలయాలు భక్తులతో సందడి చేశాయి. నూతన సంవత్సరం సందర్భంగా పాలు పొంగళ్ళు చేసి ఇష్ట దైవాలకు నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక అభిషేక పూజలు చేశారు. జూలూరుపాడు, పడమట నరసాపురం సీతారామచంద్ర స్వామి ఆలయాలతో పాటు పాపకొల్లులోని ఉమా సోమలింగేశ్వర స్వామి ఆలయం,



కాకర్లలోని శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయం, వెంగన్నపాలెంలోని అభయాంజనేయ స్వామి ఆలయం, షిరిడి సాయి మందిరం, జూలూరుపాడు, పాపకొల్లులోని కోట మైసమ్మ తల్లి ఆలయాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. చిన్న పెద్ద తేడా లేకుండా ప్రజలు నూతన సంవత్సర వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.




# కార్పొరేషన్ ముసుగులో మద్యం దందా

## - జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్

**కొత్తగూడెం టౌన్, జనవరి 1 ప్రభాతవార్త:**



కొత్తగూడెం కార్పొరేషన్ ముసుగులో మద్యం దందాకు తెరలేపారని జై భీమ్ రావు భారత్ పార్టీ(జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ విమర్శించారు. గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం కార్పొరేషన్ అయితే అభివృద్ధి జరుగుతుందని పెద్ద ఎత్తున నిధులను తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని ప్రగల్భాలు పలికి అవిధంగా ఎలాంటి చర్యలు తీసుకోకుండా కార్పొరేషన్ పరిధిలో గతంలో ఎన్నడూ లేనివిధంగా కొత్తగూడెం పట్టణంలో రెండు లిక్కర్ మార్ట్ షాపులను, పాల్వంచ పట్టణంలో ఒకటి లిక్కర్ మార్ట్ షాపులను ప్రారంభించారని, సుజాతనగర్ లో జాతీయ ప్రధాన రహదారి పక్కన నాలుగు వైన్ షాపులను ఏర్పాటుచేసి యదేచ్ఛగా మద్యం దందాకు తెరలేపారని ఘాటువ్యాఖ్యలు చేశారు. కార్పొరేషన్ ఏర్పాటు అయితే నాలుగు పరిశ్రమలు వచ్చి యువతకు ఉద్యోగాలు వస్తాయనుకుంటే పరిశ్రమలు రాకుండా వైన్ షాపులు, లిక్కర్ మార్ట్ లు వచ్చాయని దెప్పిపొడిచారు. కార్పొరేషన్ ముసుగులో విచ్చలవిడిగా మద్యం అందుబాటులోకి రావడం వల్ల యువత పెడదారి పట్టే అవకాశం ఉందని, అభివృద్ధి అంటే మద్యం అమ్మకాలు కాదని, ప్రభుత్వం మద్యం అమ్మకాలపై పునరాలోచన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జునరావు, నియోజకవర్గ అధ్యక్షుడు నాగుల రవికుమార్, గజ్జల శంకర్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు నైపుణ్యతను మెరుగుపరుస్తాయి

## - కొత్తగూడెం డిఎస్పి షేక్ అబ్దుల్ రెహమాన్

**కొత్తగూడెం టౌన్, జనవరి 1 ప్రభాతావార్త:**
క్రీడలు క్రీడాకారుడిలో ఉన్న నైపుణ్యతను మెరుగుపరిచేందుకు ఎంతో దోహదపడతాయని కొత్తగూడెం డిఎస్పి షేక్ అబ్దుల్ రహమాన్ అన్నారు. లక్ష్మీ దేవిపల్లి మండలం హేమచంద్రాపురంలో గల భద్రాద్రి కొత్తగూడెం క్రికెట్ అకాడమీ (బీకేసీఏ) క్రీడా మైదానంలో నిర్వహించిన "జూనియర్ ప్రీమియర్ లీగ్ ట్రోఫీ 2026" అండర్ 10, 12, 14 క్యాటగిరిల్లో జరిగిన టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి డిఎస్పి రెహమాన్ ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాకారులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత స్మార్ట్ యుగంలో ఎంతోమంది విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకి లోనవ్వకుండా వివిధ రకమైన క్రీడలు దోహదపడుతున్నాయని అన్నారు. ముఖ్యంగా క్రికెట్ ఇటీవల కాలంలో ప్రాముఖ్యతను సంతరించుకొని ఎంతోమంది చిన్నారులు, యువకులలో నైపుణ్యతను వెలికితీస్తోందని అన్నారు. ఇందులో భాగంగానే ఇలాంటి టోర్నమెంటులు నిర్వహించడం వల్ల యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా క్రీడల్లో తమ ప్రతిభను రాణిస్తారని ఆకాంక్షి ంచారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు నిర్వహించి యువతను




సన్మార్గంలో నడిపించేందుకు కృషి చేయాలని టోర్నమెంట్ ఆర్గనైజర్లకు డిఎస్పి సూచించారు. నూతన సంవత్సరం సందర్భంగా క్రీడా మైదానంలో కేక్ ని కట్ చేసి చిన్నారి క్రీడాకారులకు తినిపించారు. అనంతరం కేటగిరీల వారీగా టోర్నమెంట్లో విన్నర్స్, రన్నర్స్ గా నిలిచిన జట్లకు బహుమతి ప్రదానం చేశారు. అదేవిధంగా వ్యక్తిగత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బహుమతులను అందించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రికెట్ అసోసియేషన్ (బీకేడీసీఏ) కార్యదర్శి పంతంగి సాయి నిరంజన్ అధ్యక్షతన నిర్వహించిన ఈ టోర్నమెంట్ ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆర్గనైజర్లు పదిరి నర్సి రెడ్డి, హరి, మార్గం నరేందర్, బోయిని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్...

**కొత్తగూడెం టౌన్, జనవరి 1 ప్రభాతావార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో గురువారం టీజీటీఏ, టీజీఆర్ఎస్ఏ డైరీ–2026తో పాటు సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గారు, అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ మధు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ... టీజీటీఏ, టీజీఆర్ఎస్ఏ సంఘాలు ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ, వివిధ సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షి ంచారు. ప్రజల మన్ననలు పొందేలా సంఘాలు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీజీటీఏ జిల్లా అధ్యక్షులు



కోట రవి కుమార్, రాష్ట్ర నాయకులు అశోక్ కుమార్, తుమాటి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు గన్న్య, కృష్ణ, ప్రతాప్, రాజేశ్వరావు గార్లు తదితరులు పాల్గొన్నారు. అలాగే టీజీఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షులు బాధవత్ భద్రు, జనరల్ సెక్రటరీ గుండి రాజులు, అసోసియేట్ ప్రెసిడెంట్ మహిపతి రాజేశ్వరావు, జిల్లా నాయకులు భరణిబాబు, వైస్ ప్రెసిడెంట్ కల్లూరి వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీలు పి. నర్సింహారావు, అనిల్ కుమార్, ఆర్గనైజేషన్ సెక్రటరీలు పి. సమ్మయ్య, కె. నర్సింహారావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పి. కామేశ్వరావు, ఊకె ముత్తయ్య, పూనెం కిషోర్ కుమార్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా టీజీఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షులు బాధవత్ భద్రు మాట్లాడుతూ... డైరీ–2026, క్యాలెండర్ ఆవిష్కరణతో పాటు నూతన సంవత్సర సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా కేక్ కట్ చేయడం ఆనందదాయకమని పేర్కొన్నారు. సంఘం బలోపేతం కోసం, ప్రతి సభ్యుడి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# ఎస్.జి.ఎఫ్ ఉమెన్స్ గిల్డ్ ఆధ్వర్యంలో అన్నదానం

**కొత్తగూడెం టౌన్, జనవరి 1 ప్రభాతావార్త:**



ఆకలి తో ఉన్న వారి ఆకలి తీర్చడమే పరమావధిగా ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్(ఎస్ జీ ఎఫ్) జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఎస్. జీ. ఎఫ్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉమెన్స్ గిల్డ్ ఆధ్వర్యంలో గురువారం పంచల నాగభూషణం, నాగమణి దంపతుల కుమారుడు కరుణ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కొత్తగూడెం రైల్వే స్టేషన్, ఆర్టీసి బస్టాండ్, పోస్ట్ ఆఫీస్ సెంటర్ ల లో దిక్కుమొక్కు లేని వారికి, బిచ్చగాళ్ల కు అన్నదానం నిర్వహించారు. ఎస్. జి.ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లోగాని శ్రీనివాస్ సారధ్యంలో జరిగిన ఈకార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్ జీ ఎఫ్ ఉమెన్స్ గిల్డ్ ప్రతినిధులు లోగాని జ్యోతిరాణి, మంచు



అంజలి, ఎస్ జీ ఎఫ్ సభ్యుడు సిహెచ్. శ్రీనివాసరావు, దాతలు పంచల నాగభూషణం, నాగమణి, అమృత రావు, పాల్, కవిత, శ్రీనివాస్, పాల్గొన్నారు.

# చలి కోట్‌లు, రగ్గులు, దుప్పట్లు పంపిణి

**లక్ష్మీ దేవిపల్లి, జనవరి 1 ప్రభాతవార్త:**
పెర్ల్ స్వచంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మైలారం మధ్య గుంపు లక్ష్మీ దేవి పల్లి మండలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆదివాసీలకు వంకుదోత్ జగదీష్ అధ్యక్షతన పేదలకు న్యూ ఇయర్ సందర్భంగా చలి కోట్ లు రఘులు దుప్పట్లు 50 మంది కుటుంబాలకు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా మణుగూరు గౌట్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ డి భద్రయ్యా, గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి హాథిరామ్ నాయక్, విశిష్ట అతిథి గా ఐక్య తల్లి దండ్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎల్ వి బి ఎం రత్నాకర్ హాజరై ఆదివాసీలకు దుప్పట్లు సీటర్ లు అందజేశారు. తరువాత గ్రామంలో ఉన్న అందరికీ చికెన్ తో భోజనం అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది వి హాథిరామ్ నాయక్ బియ్యం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమం లో కరుణాకర్, కోటేష్, శ్రీకాంత్ ప్రసాద్ కిరణ్ వేణు మోహన్ రామచంద్ర డిగ్రీ కళాశాల ఎన్ సి సి విద్యార్థులు ఆదివాసీ గుంపు పెద్దలు మహిళలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



# అన్ని మతాల వారు సామరస్యంగా జీవిచడమే నిజమైన అభివృద్ధి: బీపీ నాయక్



**బోనకల్, ప్రభాతవార్త :** నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా క్రైస్తవ సోదరా సోదరీమణుల ఏర్పాటు చేసిన పలు ప్రార్థనా కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర యువ నాయకులు బీపీ నాయక్ క్రైస్తవ బంధువులు, మహిళలు, చిన్నారులు పలికిన అపూర్వ స్వాగతానికి ఆయన మంత్రముగ్ధులు ఐయ్యానని అన్నారు. ఈ పర్వదినాన అందరితో ఉల్లాసంగా గడిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రియమైన క్రైస్తవ సోదర సోదరీమణులారా, ముందుగా, ఈ నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మీ అందరికీ హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. క్రీస్తు ప్రభువు జననోత్సవం తర్వాత వచ్చే ఈ కొత్త సంవత్సరం, మీ అందరి జీవితాల్లో కొత్త ఆశలు, కొత్త ఆనందాలు, కొత్త విజయాలు తీసుకొచ్చేలా ప్రార్థిస్తున్నాను. మీరు ఏర్పాటు చేసిన ఈ ప్రార్థనా కార్యక్రమంలో పాల్గొనడం నాకు చాలా ఆనందంగా ఉంది. క్రైస్తవ సమాజం ఎల్లవేళలా ప్రేమ, శాంతి, సేవా గుణాలతో సమాజానికి ఆదర్శంగా నిలుస్తుంది. ప్రభువైన యేసుక్రీస్తు బోధలు – ప్రేమించు, క్షమించు, సహాయం చేయు – ఈ రోజుల్లో మరింత అవసరం. మన రాష్ట్రంలో అన్ని మతాల వారు సామరస్యంగా జీవిస్తూ, ఒకరినొకరు గౌరవిస్తూ ముందుకు సాగాలి. అదే నిజమైన అభివృద్ధి, నిజమైన శాంతి. ఈ 2026 సంవత్సరం మీ కుటుంబాలకు ఆరోగ్యం, ఐశ్వర్యం, సంతోషం కలిగించాలి. మీ చర్చిలు, సంఘాలు మరింత బలోపేతమై, సమాజ సేవలో ముందుంజలో ఉండాలి. యువత ఉత్సాహంతో, పెద్దల ఆశీర్వాదంతో మన రాష్ట్రం మరింత ఎదగాలి. మరోసారి, మీ అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు! దేవుడు మీ అందరినీ ఆశీర్వదించుగాక అని తన మనసులోని మాటలు పంచుకొని వారందరితో సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, ఆడపడుచులు, మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.




# భారత్‌కు బంగారు పతకం సాధించిన ప్రభుత్వం జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థిని శశికళ



**బోనకల్, ప్రభాతవార్త :** అద్భుత ప్రతిభ కనబర్చిన బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థిని చాపలమడుగు శశికళ 2018 నుంచి 2020 వరకు బైపీసీ గ్రూపు నందు చదువుకొన్న ది . చాపలమడుగు శశికళ అంతర్జాతీయ బాల్ బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో భారత జట్టు తరపున పాల్గొని బంగారు పతకం సాధించి దేశానికి గర్వకారణంగా నిలిచారు. బిహార్ రాష్ట్రంలో నిర్వహించిన ఈ అంతర్జాతీయ పోటీల్లో ఆమె అద్భుత ప్రతిభను కనబరిచి భారత్‌కు ఘనవిజయం అందించారు అని కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి లింగమనేని నళిని శ్రీ తెలియజేశారు. బాల్ బాడ్మింటన్ క్రీడలో శిక్షణ పొందుతున్న శశికళ, చదువుతో పాటు క్రీడను సమన్వయంతో విజయం సాధించినట్లుగా కళాశాల సిబ్బంది తెలియజేశారు. తరువాత శశికళను కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు శాలువాతో సన్మానించడం జరిగింది. శశికళ మాట్లాడుతూప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్నప్పుడు కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు ప్రోత్సాహంతో ,నా తల్లిదండ్రులు చాపలమడుగు జగదీష్ (తండ్రి), చాపలమడుగు ఉమా (తల్లి) ప్రోత్సాహం, నా కోచ్ లింగయ్య అమరేశి గారి శిక్షణ, అలాగే మా అసోసియేషన్ సెక్రటరీ శ్రీనివాస్ రావు బొంతు గారి మార్గదర్శకత వల్లనే నేను ఈ స్థాయికి చేరుకోగలిగానని ఇన్నేళ్లుగా కలగన్న భారత జట్టులో ఆడాలనే కల ఇప్పుడు నెరవేరిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అలానే .రాజేంద్రకుమార్, పమ్మి .లక్ష్మీ మ్రకాంతం, దొడ్డ .పద్మావతి, ఉన్నం. రామకృష్ణ, మొగలి .రమేష్, సారా. రాజేంద్ర, అంతోటి. తిరుపతిరావు, గుండా. ప్రీ కుమార్ రెడ్డి, ఆళ్లగడప. మురళీకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ షేక్ .మదర్ సాహెబ్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రమాద రహితంగా వాహనాలు నడపాలి

## - రోడ్డు భద్రతపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

## - వైరా ఎంవిఐ వరప్రసాద్



**మధిర జనవరి 1 ప్రభాతవార్త :**

ప్రమాద రహితంగా వాహనాలను నడపడం పట్ల ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ కోరారు. గురువారం మధిర ఆర్టీసీ డిపోలో రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోటార్ వాహనాల చట్టం నిబంధనల మేరకు ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా వాహనాల ధ్రువీకరణ పత్రాలతో పాటు ఇన్సూరెన్స్ డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని అన్నారు. వాహనాలు రోడ్డు పైకి తీసుకువచ్చే ముందు సదర్ వాహనాలు పూర్తిస్థాయిలో ఫిట్ గా ఉన్నాదో లేదో పరీక్షించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఆర్టీసీ సంస్థ లో పనిచేస్తున్న డ్రైవర్లు పూర్తిస్థాయి అవగాహనతో ఉంటారని నమ్మకం ప్రజల్లో ఉన్నదని తెలిపిన ఆయన, ఈ దిశగానే మరింత అప్రమత్తతతో బస్సులను నడిపేటప్పుడు వ్యవహరించాలని కోరారు. రోడ్డు భద్రత వారోత్సవాలు మాస ఉత్సవాలు అనేవి వాహనాలు నడిపే వారితో పాటు ప్రజల్లో అవగాహన పెంచేందుకు నిర్వహించడం జరుగుతుందని తెలిపిన ఆయన వాహనాల రాకపోకల సందర్భంగా రోడ్లపై నడిచేప్పుడు రోడ్లను దాటుతున్నప్పుడు ప్రజలు ముందస్తుగా పరిశీలించిన తర్వాతే అడిగేయాలని సూచించారు. ప్రస్తుతం అమలులో ఉన్న మోటార్ వాహనాల చట్టం పూర్తిస్థాయి కఠినంగా ఉన్నదని నిబంధనలు అతిక్రమిస్తే తప్పనిసరిగా వాహనాలను సీజ్ చేయడంతో పాటు వాహనాల యజమానులకు డ్రైవర్లకు చట్ట పరిధిలో శిక్షలు తప్పవని అన్నారు. రోడ్లపై తిరిగే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన వారికి మాత్రమే వాహనాలను ఇవ్వాలని మైనర్లకు లైసెన్స్ లేని వారికి వాహనాలను ఇవ్వడం వలన అనుకోని విధంగా జరిగే ప్రమాదాల వలన సదర్ వాహన యజమానిపై మైనర్ల తల్లిదండ్రులపై చట్ట పరిధిలో కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎం వి ఐ వరప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి డిపో అధికారులు డ్రైవర్లు ఉన్నారు.

# తిమ్మినేనిపాలెంలో జనరల్ ఇన్సూరెన్స్‌పై అవగాహన...

## - నూతన పాలకవర్గానికి ఘనసన్మానం



**చింతకాని ప్రభాతవార్త జనవరి 01:**



మండల పరిధిలోని తిమ్మినేనిపాలెం గ్రామ పంచాయతీలో కార్యాలయంలో మాగ్మ జనరల్ ఇన్సూరెన్స్ సీనియర్ మేనేజర్ కురుగుంట్ల వెంకటేశ్వర్లు ఆధ్యర్యంలో భీమా ఇన్సూరెన్స్ పై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొమ్ము ప్రభు ,మేనేజర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భీమా అనేది ప్రతి ఒక్కరికీ అవసరమని తెలిపారు. ఇన్సూరెన్స్ లేకుండా వాహనం నడపడం నేరం, మనం లేకపోయినా మనకుటుంబానికి చేయూత అందిస్తుందని, భీమా అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా నూతన డెయిరీలను సర్పంచ్ ప్రభు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేనేజర్ , పంచాయితీ కార్యదర్శి శశికళ పాలకవర్గాన్ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కూచిపూడి బుచ్చిబాబు, బి ఆర్ యస్ గ్రామ అధ్యక్షుడు షేక్ మదార్ వార్డు మెంబర్లు, మీర్, మునగాల హన్మంతరావు, బాబు గ్రామపెద్దలు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు ఉమాదేవి కుటుంబ సభ్యులకు ఆరు లక్షల అందజేత.....




**చింతకాని ప్రభాతవార్త జనవరి 1:**

మండల పరిధిలో రామకృష్ణాపురం పాఠశాలకు చెందిన నీజూలీ మెంబర్ వీడ ఉమాదేవి ఆకస్మిక మరణం చెందిన సంగతి తెలిసిందే ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారి కుటుంబ సభ్యులకు 6 లక్షల రూపాయల చెక్కును గురువారం అందజేశారు.. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావా రవి మాట్లాడుతూఇప్పటివరకు పథకం ప్రారంభమైనప్పటి నుండి రెండు సంవత్సరాల్లో మరణించిన యుటిఎఫ్ కుటుంబ సభ్యులకు 50 మంది వరకు మూడు కోట్ల రూపాయల అందించడం అనే విషయం ఒక్క టీఎస్ యుటిఎఫ్ సంఘానికి మాత్రమే ఆ ఘనత దక్కుతుంది అని, ఆయన తెలిపారు ఉపాధ్యాయ వర్గానికి ఎల్లప్పుడూ మేలు చేసే సంఘ కార్యక్రమాల్లో పాల్గొంటూ, అదేవిధంగా ఫ్యామిలీ వెల్ఫేర్ సొసైటీ ఎఫ్ డబ్ల్యూ ఎస్ లో సభ్యులుగా చేరాలని నిత్యం అనేక ఒత్తిడిలకు గురి అవుతూ ఉపాధ్యాయ లోకం విద్యార్థుల పట్ల వారి అభివృద్ధి పట్ల కృషి చేస్తూ ఉన్నారు, అని రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ పథకానికి రూపకల్పన చేసి ఉపాధ్యాయ వర్గానికి ఎంతగానో దోహదపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ..రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చావా దుర్గ భవాని , జిల్లా అధ్యక్షులు రంజాన్ నాగేశ్వరావు జిల్లా ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ ఉద్దండు షరీఫ్ ,మండల ఎంఈఓ సలాది రామారావు మండల ఇన్చార్జ్ వల్లం కొండ రాంబాబు మండల అధ్యక్షులు జిడిఎస్వీ రమణ, ప్రధాన కార్యదర్శి తోటకూరి శ్రీనివాసరావు, కోశాధికారి ఉదారపు నాగేశ్వరావు,..మండల ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ పి నర్సింహారావు అనిల్ కుమార్ ,జమలయ్య, పి సురేష్, సుధాకర్ నరేష్ ఎం శ్రీనివాసరావు, ప్రీతం ధర్మరాజు ఈ భాగ్య పుల్లారావు ,పూర్ణ చంద్ర రావు తదితరులు సభ్యులు పాల్గొన్నారు.

# మిషన్ భగీర పైపులు పగిలి నీళ్లు వృధాగా పోతున్న పట్టించుకోని అధికారులు

**బోనకల్, ప్రభాతవార్త :**



మండలం కలకోట గ్రామపంచాయతీ పరిధిలోని రాళ్లవాగు ప్రక్కన ఉన్నటువంటి మిషన్ భగీరథ పైపులు లీకై గత కొన్ని రోజులుగా ఆ లైన్ ద్వారా వెళ్లే గ్రామాలకు నీటి సరఫరా సరిగా లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే దీనిపై ఆర్. డబ్ల్యు. ఎస్ డి ఈ స్పందించి పైపులు మరమ్మతులు చేసి ప్రజలకు నీళ్లు సరఫరా వెంటనే ఇబ్బంది లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# పేద గిరిజన గ్రామంలో బ్లాంకెట్లు(రగ్గులు) పంపిణీ కార్యక్రమం

**- ప్రారంభించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**




**కొత్తగూడెం, జనవరి 1 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో చేపట్టిన రగ్గులు, డ్రస్ మెటీరియల్ పంపిణీ కార్యక్రమాన్ని నేడు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆధ్వర్యంలో మారుమూల గిరిజన గ్రామాలలో పేద గిరిజనులకు 200 బ్లాంకెట్లు (రగ్గులు), 250 టార్పాలిన్లు, 700 మందికి డ్రస్ మెటీరియల్స్ సుమారు రూ.10లక్షల విలువ గల వస్తువులను పంపిణీ చేయు కార్యక్రమాన్ని గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ప్రారంభించారు. ఇట్టి పంపిణీ చర్ల మండలంతో పాటు భద్రాచలం డివిజన్లోని గిరిజన గ్రామాల్లో పేదలకు పంపిణీ చేయాలని తెలిపినారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. ఎల్. కాంతారావు కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కి ధన్యవాదాలు తెలుపుతూ మాట్లాడారు. ఈ బ్లాంకెట్(రగ్గులు), టార్పాలిన్స్, డ్రస్ మెటీరియల్స్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ స్టేట్ ద్వారా వచ్చినాయని, ఖిఅభయఖి ఫౌండేషన్ హైదరాబాద్ వారు వీటిని సమకూర్చారని, రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యదర్శి ఎ. శ్రీరాములు గారు వీటిని అందజేసినారని, వీరి సూచనల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా వారందరికీ ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో వై. సూర్యనారాయణ, జి. రాజారెడ్డి, డాక్టర్ కామేశ్వరరావు, ప్రొఫెసర్. పి.పద్మ, ఆరుద్ర సత్యనారాయణ, ఆదినారాయణ, ప్రసాద్ పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## గరిమెళ్ళపాడు హెచ్ఎన్టీసీను సందర్శించిన జిల్లా కలెక్టర్

**కొత్తగూడెం, జనవరి 1 ప్రభాతవార్త:**



జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం గరిమెళ్ళపాడు హెచ్ఎన్టీసీ నర్సరీని సందర్శించారు. సుమారు 72 ఎకరాల్లో విస్తరించి ఉన్న గరిమెళ్ళపాడు హెచ్ఎన్టీసీ ను పూర్తిగా కలియతిరిగి పరిశీలించారు. గతంలో ఉన్న పాత భవనాలను ఒక్కొక్కటిగా నిశితంగా పరిశీలించారు. ప్రస్తుతం నర్సరీలో ఉన్న మొక్కలు, గతంలో ఉన్న మొక్కలు, వివిధ విభాగాలు తదితర ప్రతి ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడి, హార్టికల్చర్ సిబ్బంది రాజారామ్ నుండి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. తదనుగుణంగా గతంలో నర్సరీ ఏ విధంగా ఉండేదో, ప్రస్తుతం పరిస్థితి ఎలా ఉందో సమీక్షి ంచి, మళ్లీ పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి అవసరమైన చర్యలపై ప్రణాళికలు రూపొందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఒకప్పటిలాగా మళ్లీ పూర్వ వైభవం తీర్చిదిద్దేలా చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులతో చర్చించి ప్రణాళికలు రూపొందిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.



## ముగిసిన కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమం



**కొత్తగూడెం టౌన్, జనవరి 1 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కుష్టువ్యాధి గ్రస్తుల గుర్తింపు సర్వే పూర్తయినట్లుగా డిఎంహెచ్ఓ డాక్టర్ తుకారాం రాథోడ్ తెలిపారు. గత నెల 18 నుంచి 31 వరకు జరిగిన ఇంటి ఇంటి సర్వే కార్యక్రమంలో 1436 టీమ్లు పాల్గొని 247693 ఇండ్లను సందర్శించి ,8,89,635 మంది వ్యక్తులను, జిల్లాలో ప్రతి ఇంటిలోని వ్యక్తులను క్షుణ్ణంగా పరిశీలించి 1708 మంది కుష్టు అనుమానితులుగా గుర్తించడం జరిగింది. వీరిని ఈ నెల నుండి ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న వైద్యులు మరియు ఉప కేంద్రాలలో డీపీఎంఓలు నిర్ధారణ చేయడం జరుగుతుందని తెలియజేశారు, ఇప్పటివరకు వచ్చినటువంటి అనుమానిత కేసులలో నలుగురిని కుష్టు వ్యాధిగ్రస్తులు గా నిర్ధారించి ముందులు ఇవ్వడం జరిగిందని చెప్పారు సమాజంలో ఎవరికైనా శరీరంపై రాగి వర్ణంలో లేదా పాలిపోయిన మచ్చలు ఉండి తిమ్మిరిగా గిచ్చిన నొప్పి లేకుండా ఉన్నటువంటి మచ్చలుగా గుర్తించినట్లయితే వారు తక్షణమే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించి అది కుష్టు వ్యాధియా కాదా అని నిర్ధారించుకోవాలని తెలియజేశారు మరియు వ్యాధి ప్రాథమిక దశలో గుర్తించి మందులు వాడినట్లయితే వ్యాధిని పూర్తిగా నివారించవచ్చును మరియు అంగవైకల్యాలకు దారి తీయకుండా చర్యలు తీసుకోవచ్చని చెప్పారు మరియు సమాజంలో ఇంకాకుష్టు వ్యాధిపై అనుమానాలు అపోహలు కలంకాలు ఉన్నాయి కాబట్టి , వ్యాధి సోకిన వారు ఇంకా గోప్యంగా ఉండి సమాజంలో వ్యాధిని వ్యాపింప చేస్తున్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా. బి.పుల్లా రెడ్డి, పిజియోతెరపిస్టు జి. భద్రు , మోహన్ డి.పి.యం ఓ లు పాల్గొన్నారు.

## పాస్టర్ డాక్టర్ సుబ్బలక్ష్మికి ఘనసన్మానం..

**కొత్తగూడెం టౌన్, జనవరి 1 ప్రభాతవార్త:** సర్వజ్ఞాని ప్రార్థన మందిరం నిర్వాహకురాలు పాస్టర్ డాక్టర్ కె. సుబ్బలక్ష్మి ని ప్రకృతి ఆశ్రమం నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. నూతన సంవత్సరం వేడుకలలో భాగంగా, గొల్లగూడెంలోని సర్వజ్ఞాని ప్రార్థనా మందిరంలో గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకులు సుగుణారావు మాట్లాడుతూ... క్యాన్సర్, ఇతరవ్యాధులకు కారణమయ్యే ప్లాస్టిక్ ను వాడకూడదని, సంస్థ వ్యవస్థాపకులు, ప్రకృతి కవి జయరాజు ఇచ్చిన పిలుపునందుకుని , చర్చ్ లో నెలకు రెండు సార్లు అన్నదానం స్టీల్ ప్లేట్స్, గ్లాసులలోనే చేస్తూ, సభ్యులకు ప్రకృతిపై అవగాహనను కల్పిస్తున్న సుబ్బలక్ష్మి ని ఆశ్రమం తరపున ఎంపిక చేశామన్నారు. ఆమె గత 10 నెలలుగా ఆచరిస్తూ, ప్లాస్టిక్ పై ప్రజలకు అవగాహనను కల్పిస్తున్నారని తెలిపారు. ఆమె మాట విని అందరూ స్టీల్ పాత్రలనే వాడుతున్నారన్నారు. ఈ సందర్భంగా ఆమెకు మొక్కను అందించి, శాలువాతో ఘనంగా సత్కరించి, ఆశ్రమ మెమెంటోను బహూకరించారు. ఈ కార్యక్రమంలో శోభారాణి, చర్చ్ మెంబర్లు బి.శివకుమార్, నాగేశ్వరరావు, శ్రీనివాస్, అనిల్, సత్తిబాబు, విశ్వేశ్వరీ, సౌందర్య, సంధ్య తదితరులు పాల్గొన్నారు.




## ఫ్లెక్సీల నియంత్రణలో కమిషనర్ అలసత్వం

**- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**



**కొత్తగూడెం టౌన్, జనవరి 1 ప్రభాతవార్త:** కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో ఫ్లెక్సీల నియంత్రణలో మున్సిపల్ కమిషనర్ అలసత్వం ప్రదర్శిస్తున్నారని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ విమర్శించారు. శనివారం ఆయన మాట్లాడుతూ... కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో విచ్చల విడిగా ఫ్లెక్సీలు అనుమతులు లేకుండా ఏర్పాటు చేస్తున్నా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని,అదేవిధంగా కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ లో గల తెలంగాణ అమరవీరుల స్థూపం ముందు అమరవీరుల స్థూపం కనిపించకుండా మరియు పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ సెంటర్ లో గల అంబేద్కర్ విగ్రహం ముందు మరియు విగ్రహం చుట్టు రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు,తోరణాలు ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేస్తున్నారని, ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ విగ్రహం చుట్టూ ఆ మహనీయుడి విగ్రహం కనిపించకుండా తోరణాలు ఏర్పాటు చేయకూడదనే సోయి కూడా లేకుండా ఫ్లెక్సీలు,తోరణాలు కడుతున్న రాజకీయ పార్టీల వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి బస్టాండ్ వద్ద గల తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద మరియు పోస్ట్ ఆఫీస్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏవిధమైన ఫ్లెక్సీలు,తోరణాలు ఏర్పాటు చేయరాదని హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలని ఎవరైనా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన యెడల చట్టరీత్య చర్యలు తీసుకోవాలని శనివారం విడుదల చేసిన ప్రకటనలో డిమాండ్ చేశారు.

## ఏరియా వర్క్ షాప్‌లో నూతన సంవత్సర వేడుకలు...

***రుద్రంపూర్, జనవరి 1 ప్రభాతావార్త:*** సింగరేణి కొత్తగూడెం ఏరియా వర్క్ షాప్ నందు నూతన సంవత్సర సందర్భంగా ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పాల్గొని, వర్క్ షాప్ ఉద్యోగులను సూపర్వైజర్లను, అధికారులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం లాగే ఈ కొత్త సంవత్సరంలో కూడా సేఫ్టీ పరంగా ఉత్పత్తి ఉత్పాదకతలో కొత్తగూడెం ఏరియా ముందు వరుసలో ఉండాలని, ఆరోగ్యపరంగా ప్రతి కార్మికుడు తమ తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ముందుకు వెళ్లే విధంగా చూసుకోవాలని, ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, ఉద్యోగులు, సూపర్వైజర్లు, డిఎల్ఆర్ కార్మికులు, పాల్గొన్నారు.




## జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నూతన సంవత్సర వేడుకలు

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 1 ప్రభాతవార్త:** జిల్లా కేంద్ర గ్రంథాలయం, భద్రాద్రి కొత్తగూడెంలో గురువారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. కేక్ కట్ చేసి విద్యార్థినీవిద్యార్థులకు, పాఠకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... నూతన సంవత్సరంలో విద్యార్థులు కష్టపడి చదివి రాష్ట్రంలోనే మన జిల్లాను మంచి స్థానంలో నిలపాలని ఆకాంక్షి ంచారు. కష్టపడే ప్రతి విద్యార్థికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకురాలు జీ. మణి మృదుల, రిటైర్డ్ ఉద్యోగి జీ. జాన్, విద్యార్థినీ విద్యార్థులు, పాఠకులు మరియు గ్రంథాలయ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# జర్నలిస్టులకు టీజేఎఫ్ అండగా ఉంటుంది

- టియుడబ్ల్యూజే టిజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ
- ఖమ్మం ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక
- ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా గుద్దేటి రమేష్ బాబు తిరిగి రెండోసారి ఎన్నిక
- అట్ట హాసంగా న్యూ ఇయర్ వేడుకలు



**ఖమ్మం జనవరి 1, ప్రభాతవార్త :** జర్నలిస్టులకు ఏ కష్టం వచ్చినా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టిజేఎఫ్ అండగా ఉంటుందని యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోటి ఆదినారాయణ అన్నారు. నూతన సంవత్సర సందర్భంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం న్యూ ఇయర్ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టీజేఎఫ్ )జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి హాజరయ్యారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు న్యూ ఇయర్ కేక్ ను కట్ చేసి వేడుకలను ఘనంగా ప్రారంభించారు. అనంతరం ప్రెస్ క్లబ్ కమిటీ (టీజేఎఫ్) మహాసభ గుద్దేటి రమేష్ బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సభలో జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ... ఖమ్మం జిల్లాలో జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చిన ఎంతటి కష్టం వచ్చినా తమ యూనియన్ అండగా నిలుస్తుందని అన్నారు. ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్లు, హెల్త్ కార్డుల ఇతర జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో పాలక పార్టీలు ద్వంద వైఖరి అవలంబిస్తున్నాయని, జర్నలిస్టుల హక్కుల సాధన కోసం చేసే ఉద్యమాలలో తమ యూనియన్ ముందుంటుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో జరగబోయే ఆందోళన కార్యక్రమంలో జర్నలిస్టులు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ... ప్రెస్ క్లబ్ కమిటీ చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలతో ప్రెస్ క్లబ్ సుందరంగా రూపు దిద్దుకుందని ఇదే సమిష్టి కృషితో ముందుకు సాగాలని ఆకాంక్షి ంచారు.



## - ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా గుద్దేటి రమేష్ బాబు తిరిగి రెండోసారి ఎన్నిక

గురువారం జరిగిన ప్రెస్ క్లబ్ కమిటీ మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ (టీజేఎఫ్) కమిటీ అధ్యక్షులుగా గుద్దేటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శిగా కొరకొప్పల రాంబాబు, కోశాధికారి బిక్కీ గోపి తిరిగి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ముత్యాల కోటేశ్వరరావు, పోన్నెబోయిన పానకాలరావు, వి5 యాదగిరి, దండాల ప్రభాకర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎస్ .వెంకట్ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా , మూల జీవన్ రెడ్డి, ఉల్లోజు రమేష్, ప్రచార కార్యదర్శులుగా నల్లమోతు శ్రీనివాస్, కూరపాటి నరేష్, పులి శ్రీను, ఈసీ మెంబర్లుగా ఎ .మురళి, లక్ష్మణ్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, శంకర్,అప్పారావు, విశ్వ సేన రవీందర్, రోసి రెడ్డి, శ్రీధర్, రాజేంద్రప్రసాద్ తోపాటు మొత్తం 21 మందితో ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మందులు ఉపేందర్, నగర కమిటీ ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, సంతోష్, మహిళ ప్రతినిధి వంగూరి ఈశ్వరి, గోవింద్ ,నాయకులు పెంటి వెంకటేశ్వర్లు, వేణుగోపాల్,నాగరాజు, ఐలయ్య, ప్రసాద్, ఆదినారాయణ, రవి తదితరులు పాల్గొన్నారు.




# నూతన సంవత్సరం సంబాద్రి గుట్ట నరసింహస్వామిని దర్శించుకున్న భక్తులు

- భక్తులతో కిటకిటలాడిన దేవాలయం

**ఖమ్మం కల్చరల్ జనవరి 1 ప్రభాతవార్త:**





ఖమ్మం సంభద్రి నరసింహస్వామి దేవాలయంలో భక్తులు సందర్శించి పూజలు జరిపారు. లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకునేందుకు వేలాది మంది భక్తులు బారులు తీరారు. దీంతో దేవాలయంకిటకిటలాడింది. అదేవిధంగా ఖమ్మం బజార్లో గల వెంకటేశ్వర దేవాలయం స్వయంభు వెంకటేశ్వర దేవాలయం గుంటు మల్లేశ్వర స్వామి దేవాలయం, రంగనాథ దేవాలయం తదితర ఆలయాల్లో భక్తులు దర్శించుకుని వేడుకున్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు





ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త: భవిష్యత్తులో ఎదురైయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ కొత్త ఉత్సాహంతో ముందుకు సాగాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆకాంక్షి ంచారు. నూతన సంవత్సర వేడుకలను సీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ తరపున పోలీస్ సిబ్బందికి, హోంగార్డ్, ప్రజలందరికీ ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...శాంతి భద్రతల పరిరక్షణలో జిల్లా పోలీస్ యంత్రాంగం చేసిన సమిష్టి కృషి ఫలితమే నేడు సంతోషకరమైన వాతావరణంలో వేడుకలు జరుపుకుంటానమని అన్నారు. సమాజ శ్రేయస్సు కోసం జిల్లా పోలీసు యంత్రాంగం ఇదే స్పూర్తితో ముందుకు సాగలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా ఆర్డర్ ప్రసాద్ రావు అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం, ఏసీపీలు, అర్ఐలు, సిఐలు, ఎస్సైలు, పోలీస్ కమిషనర్ కార్యాలయ మినిస్ట్రీయల్ స్టాఫ్, పాల్గొన్నారు.

# అద్భుతం... జాదూగర్ సికిందర్ ఇంద్రజాలం

- కళ్ళ ముందే మటు మాయం, ఆ వెంటనే ప్రత్యక్షం
- యువతీ తల వేరు చేసి మాట్లాడించిన మాయాజాలం మాంత్రికుడు



**ఖమ్మం కల్చరల్ జనవరి 1 ప్రభాతవార్త:** అంతర్జాతీయ, జాతీయ ప్రఖ్యాత ఇంద్రజాలికుడు జాదూగర్ సికిందర్ గురువారం స్థానిక భక్తరామ దాసు కళాక్షేత్రంలో ప్రదర్శించిన ఇంద్రజాలం అందరిని అబ్బురపరిచింది. గురువారం ప్రారంభమైన జాదూగర్ సికిందర్ ఇంద్రజాలంలో పలు మాయాజాలం ప్రేక్షకులను సంభ్రమాశ్చర్యాలకు గురిచేసింది. ఒక బాక్స్ లో జాదూగర్ సికిందర్ ను ఉంచి ఆ బాక్స్ కు తాళం వేయగా కొద్దిసేపటికే బయటనుంచి జాదూగర్ సికిందర్ ప్రేక్షకుల ముందు ప్రత్యక్షం కావడం అద్భుతంగా ఉంది. ఒక యువతి తల ను జాదూగర్ సికిందర్ వేరు చేయగా ఆ వేరుపడిన తల మాట్లాడడం నమ్మలేని ఇంద్రజాలంగా ప్రేక్షకుల మదిని దోచింది. పంజరంలో ఉన్న పావురాలు మాయం కావడం, తిరిగి ప్రత్యక్షం కావడం, తెర నిండా పరిచిన అద్దం లోపల నుంచి ప్రేక్షకుడు లోపలికి వెళ్లి మాయమై తిరిగి స్టేజిపై ప్రత్యక్షం అయిన సన్నివేశం కళ్ళను ఆశ్చర్యానికి గురి చేసింది. కొన్ని వేల సంవత్సరాల నాటి డైనోసార్ స్టేజిపై ప్రత్యక్షమైన సంఘటన ప్రేక్షకులను మరింత గా ఆశ్చర్యంలో ముంచింది. ఖాళీ కర్ర బొంగులో నుంచి మందు సీసాలు ప్రత్యక్షం కావడం మందుబాబులను సైతం సంభ్రమాచర్యాలకు గురి చేసింది. పెట్టెలో ఉన్న బాలుడు మాయమై ప్రేక్షకుల్లో నుంచి జాతీయ జెండాతో రావడం నమ్మలేని ఇంద్రజాలంగా ప్రేక్షకులని ఆకట్టుకుంది. రెండు గంటలపాటు నమ్మలేని విన్యాసాలతో మంత్రముగ్ధుల్ని చేసిన జాదూగర్ సికిందర్ ఇంద్రజాలంలో హాస్యవల్లరి , నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తమ సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 15వేలకు పైగా ప్రదర్శనలు ఇచ్చామని, ఈ ప్రదర్శన ద్వారా 50 మంది కళాకారులకు జీవనోపాధిని అందిస్తున్నామని భక్త రామదాసు కళాక్షేత్రంలో ఈనెల 18వ తేదీ వరకు ప్రతిరోజు రెండు ప్రదర్శనలు , ప్రతి ఆదివారం 3 ప్రదర్శనలు ఉంటాయని జాదూగర్ సికిందర్ తెలిపారు. గురువారం నిర్వహించిన ప్రదర్శనలకు 50 మంది టీం కళాకారులతో పాటు సమన్వయకర్త కరీం, కె.వి చారి, షఫీ, ఈశ్వర్ బహదూర్, జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు పంజాల ఐలయ్య తదితరులు సహకరించారు .

# సెయింట్ జోసెఫ్ కో కేథడ్రల్ చర్చ్ నందు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్ధనలు

**ఖమ్మం కల్చరల్ జనవరి 1 ప్రభాతవార్త:**

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గుట్టల బజార్ సెయింట్ జోసెఫ్ చర్చి నందు ఖమ్మం, కొత్తగూడెం ఉభయ జిల్లాల పీఠాధిపతులు సగిలి ప్రకాష్ ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. వేలాదిమంది భక్తులు పాత సంవత్సరానికి వీడ్కోలు తెలుపుతూ కొత్త సంవత్సరానికి స్వాగతిస్తూ బాల యేసుని సన్నిధానంలో ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం పీఠాధిపతులు సగిలి ప్రకాష్ మాట్లాడుతూ క్రైస్తవులుగా మనము అందరము యేసు క్రీస్తును అనుసరిస్తూ ఎంతో మందికి ఆదర్శంగా నిలవాలని, అర్ధరాత్రి వేళ గుట్టల బజార్ సంఘంలో వేలాదిగా పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని, మీ ప్రార్ధన జీవితం మాలాంటి వాళ్ళను కూడా ఉత్సాహపరుస్తుందని, అదేవిధంగా ప్రతి ఒక్కరూ ఏసుప్రభు యొక్క మార్గంలో నడిచి ఎందరికో సహాయ పడాలని పేర్కొన్నారు. ఆ బాల యేసు యొక్క దీవెనలు కుల మతాలతో సంబంధం లేకుండా అందరూ పొందాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో విచారణ గురువులు తలపనేని అంతోని సిస్టర్స్ ,బ్రదర్స్ సంఘ పెద్దలు సంఘస్తులు పాల్గొన్నారు.



# నూతనోత్సాహం

**- హ్యాపీ న్యూ ఇయర్ జోష్**

**- ప్రత్యేకంగా చర్చిలో ప్రార్థనలు**

**- ఆనందంతో యువత కేరింతలు**

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 01:**

పినపాక నియోజకవర్గం లో గురువారం ప్రజలు న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కొత్త ఆశలు, సరికొత్త ఆశయాలతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ హ్యాపీ న్యూ ఇయర్ జోష్ తో ఒకరినొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆనంద ఉత్సవాలతో న్యూ ఇయర్ కేకులు కట్ చేసి పంచిపెట్టారు. యువత కేరింతలు కొడుతూ ఆనంద ఉత్సవాలతో బాణసంచాలు కాల్చి కొత్త సంవత్సరానికి ఆనందోత్సవాల నడుమ స్వాగతం పలికారు. అన్ని చర్చిల్లో క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు. ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజ నిర్వహించి కొత్త సంవత్సరం సుఖ సంతోషాలతో పాటు అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరుకున్నారు.



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో న్యూ ఇయర్ కేక్ కట్ చేసి కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు అందజేసి ప్రజలందరికీ న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలందరూ తమ తమ రంగాల్లో విజయం సాధించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరారు. పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకుల తో కలిసి నూతన సంవత్సర కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మణుగూరు పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో పార్టీ నాయకులు న్యూ ఇయర్ వేడుకలను నిర్వహించుకున్నారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు కలిసి పుష్పగుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు



తెలిపారు. మణుగూరు డిఎస్పి వి. రవీంద్రారెడ్డి పర్యవేక్షణలో మణుగూరు, ఏడూళ్ల బయ్యారం, అశ్వాపురం పోలీస్ సర్కిల్స్ పరిధిలోని మణుగూరు, అశ్వాపురం, కరకగూడెం, ఏడూళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్లో పోలీస్ అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో అన్ని గ్రామాల్లో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నారు. అన్ని మండల కేంద్రాల్లోని ప్రధాన రహదారి తో పాటు ప్రధాన కూడళ్లలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు.






## శ్రీమంత్ రెడ్డి సొసైటీ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 01:**




శ్రీమంత్ రెడ్డి ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం బూర్గంపాడు మండలం గుప్పెలపల్లిలో పనిచేసే వర్కర్లకు దుప్పట్లు,బియ్యం, బట్టలు అందజేసినట్టు సొసైటీ చైర్మన్ సానికొమ్మ వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.తమ కుమారుడు శ్రీమంత్ రెడ్డి జ్ఞాపకార్థం 1997 సంవత్సరం నుంచి ఈ సొసైటీ పేరుతో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన అధికారులు

**- పుష్పగుచ్ఛం అందజేసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు**

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 01:**



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును గురువారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజా భవన్ నందు మణుగూరు సబ్ డివిజనల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డిఎస్పి వి. రవీంద్రారెడ్డి కలిసి పుష్పగుచ్ఛం అందజేసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. మణుగూరు అశ్వాపురం ఏడూళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్ల సిఐలు పాటి నాగబాబు, అశోక్ రెడ్డి,వెంకటేశ్వర్లు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మణుగూరు ఎఫ్ డి వో సయ్యద్ మక్సుద్ మొహిద్దిన్ ఆధ్వర్యంలో ఫారెస్ట్ అధికారులు ఎమ్మెల్యే పాయం ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మణుగూరు తహశీల్దార్ అద్దంకి నరేష్




ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పాయంను కలిసి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పినపాక నియోజకవర్గం లోని పలు మండలాల ఎంపీడీవోలు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి పుష్పగుచ్ఛం అందజేసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ తమ రంగాల్లో విజయం సాధించి ఉన్నతస్థానాలకు చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, ఫారెస్ట్ రేంజ్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 01:**



మణుగూరు 14 టైర్స్ లారీ అసోసియేషన్ నూతన సంవత్సర డైరీని స్థానిక యూనియన్ కార్యాలయంలో గురువారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతులు మీదుగా ఆవిష్కరించారు అనంతరం న్యూ ఇయర్ కేక్ కట్ చేసి అసోసియేషన్ సభ్యులకు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు డి.ఈశ్వర్ రెడ్డి , తటవర్తి నాగభూషణం, టీ. శాంతి కుమార్, పి. రామ సత్యనారాయణ, పి. వెంకటేశ్వరరావు, పి. సాంబశివరావు, ఎస్కే. అకీమ్, చక్రవర్తి, తూపూడి శ్రీను తూపూడి గోవింద్, బి.రమేష్, బి.నరేష్ ,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులను సన్మానించిన సర్పంచ్ బాపనమ్మ

**పినపాక,ప్రభాత వార్త,జనవరి 01:**

నూతన సంవత్సర సందర్భంగా సిపిఎం పార్టీ బలపరిచి విజయం సాధించిన బోటుగూడెం సర్పంచ్ నూప బాపనమ్మ మండల అధికారులను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.తాసిల్దార్ గోపాలకృష్ణని కలిసి శాలువాతో సన్మానించి, పూల మొక్కను అందజేశారు.అనంతరం ఎంపీఓ వెంకటేశ్వరరావును కలిసి గ్రామపంచాయతీలో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను వివరించారు. అనంతరం ఎంపీఓను సన్మానించి,పూల మొక్కను అందజేశారు.కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమేష్,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న, బోటి గూడెం గ్రామ పంచాయతీ



వార్డు మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**పినపాక,ప్రభాత వార్త,జనవరి 01:**

మండల పరిధిలోని ఇ బయ్యారం గ్రామనికి చెందిన యాదగిరి సత్యనారాయణ నరసమ్మల నిరుపేద కుటుంబానికి గ్రీన్ ఆదివాసి ఆధ్వర్యంలో చలి దుప్పట్లు, బియ్యం,నిత్యవసర సరుకులు అందజేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని స్థానిక ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో గ్రీన్ ఆదివాసి స్థాపకులు కలివేటి పవన్ కుమార్,స్థానిక సామాజిక కార్యకర్త బోగిబోయిన సతీష్,జంపయ్య స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## తహసిల్దార్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

**అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 01:** అశ్వాపురం తహశీల్దార్ కార్యాలయంలో గురువారం తహశీల్దార్ మణిధర్, డిప్యూటీ తహశీల్దార్ అనూష న్యూ ఇయర్ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యాలయ సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యుడిసి కనకలక్ష్మి శ్రీ,ఆర్ఐ లీలావతి, జిపిఓ లు లక్ష్మణ్ రావు, చిరంజీవి, నరసింహారావు రమాదేవి, వరలక్ష్మి శ్రీ, రమణమ్మ, బాయమ్మ,



## ఉద్యోగులకు పదోన్నతుల ఉత్తర్వులు అందజేసిన జియం

**ఇల్లందు అర్బన్, జనవరి 1, ప్రభాతవార్త:**



ఇల్లందు ఏరియా లో పనిచేస్తున్న ఎన్ సి డబ్ల్యూ ఏ ఉద్యోగులకు తేది 01.01.2026 నాటికీ అర్హత కలిగిన వారికి సర్వీస్ లింకుడు ప్రమోషన్స్ 12, సర్వీస్ లింక్డ్ ఇంక్రిమెంట్ 4 ఇవ్వడం జరిగినది. ఇందులో భాగంగా మొత్తం 18 మంది ఉద్యోగులు అర్హత కలిగి ఉన్నారు. వారికి ఈరోజు జి.యం కార్యాలయంలో ఏరియా జియం వి.క్రిష్ణయ్య ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా జి.యం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సర్వీస్ లింకుడు ప్రమోషన్స్, సర్వీస్ లింక్డ్ ఇంక్రిమెంట్ లు అందజేస్తున్నామని అందులో భాగంగా గురువారం ఉద్యోగులకు ఉత్తర్వులు అందజేశామని, అలాగే వీరికి రావాల్సిన ప్రయోజనాలను జనవరి నెల జీతం నుండి అందుతాయని, ఉద్యోగులు అంకితభావంతో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులకు పదోన్నతులు కలగడం సంస్థ పురోగతికి దోహదపడుతుందని తెలిపారు. పదోన్నతి పొందిన ఉద్యోగులు మరింత బాధ్యతతో పనిచేసి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షి ంచారు. తమ విధుల నందు నైపుణ్యాన్ని పెంచుకోవాలని, అలాగే రక్షణను దృష్టిలో ఉంచుకొని పని చేయాలని సంస్థకు మంచి పేరు తీసుకుని రావాలని తెలిపారు, అలాగే ఉత్తర్వులు అందుకున్న ఉద్యోగులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి.యం. రామస్వామి, ఏరియా ఇంజనేర్ ఆఫీసర్ నరసింహ రాజు, సేఫ్టీ అధికారి సి.ఆర్. భాను ప్రసాద్ రావు, డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారాం, జే.కే.పి.ఓ జాకీర్ హుస్సేన్, డిజియం ఐ ఈ డి ప్రభాకర్, డీజీఎం (సివిల్) రవి కుమార్, డీజీఎం(యఫ్ ఏ) నాగలక్షి ్మ, ఏరియా సర్వే అధికారి రామమూర్తి, గుర్తింపు సంఘం పిట్ లచ్చిరం, ప్రాతినిధ్య సంఘం వైస్ ప్రెసిడెంట్ జె వెంకటేశ్వర్లు ఇతర అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సరం - 2026 వేడుకలు

**ఇల్లందు అర్బన్, జనవరి 1, ప్రభాతవార్త :**



ఇల్లందు ఏరియా జి.యం. కార్యాలయంలో ఉత్సాహభరిత వాతావరణంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యల్లందు ఏరియా జనరల్ మేనేజర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గురువారం ఏరియా జి.యం. ఎం.షాలేమురాజు ఆధ్వర్యంలో 2023 నూతన సంవత్సర వేడుకలను కేక్ కట్ చేసి నిర్వహించారు. ఈ సందర్భంగా జి.యం. ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ అధికారులకు మరియు ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం-2026 సందర్భంగా యల్లందు ఏరియాలో ఉత్సాహభరిత వాతావరణంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ .క్రిష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ అధికారులు, సిబ్బంది, కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసినారు. గత సంవత్సరం సాధించిన విజయాలకు ఉద్యోగుల కృషిని అభినందిస్తూ, రాబోయే 2026 సంవత్సరం సంస్థకు మరింత అభివృద్ధి, భద్రత, ఉత్పాదకత తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. సిబ్బంది అంతా నిబద్ధత, క్రమశిక్షణ, సమన్వయంతో పనిచేసి సంస్థ ప్రగతికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ వేడుకలు ఉద్యోగుల మధ్య ఐక్యత, స్నేహభావం మరియు సానుకూల దృక్పథాన్ని ప్రతిబింబించాయి. ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి.యం. రామస్వామి, ఏరియా ఇంజనేర్ ఆఫీసర్ నరసింహ రాజు, సేఫ్టీ అధికారి సి.ఆర్. భాను ప్రసాద్ రావు, డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారాం, జే.కే.పి.ఓ జాకీర్ హుస్సేన్, డిజియం ఐ ఈ డి ప్రభాకర్, డీజీఎం (సివిల్) రవి కుమార్, డీజీఎం(యఫ్ ఏ) నాగలక్షి ్మ, ఏరియా సర్వే అధికారి రామమూర్తి, గుర్తింపు సంఘం పిట్ లచ్చిరం, ప్రాతినిధ్య సంఘం వైస్ ప్రెసిడెంట్ జె వెంకటేశ్వర్లు ఇతర అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా పోరాటాలు సాగించడమే కామ్రేడ్ మహాలక్ష్మికి మనమిచ్చే ఘన నివాళి..

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి..**

**- సిపిఎం ఆధ్వర్యంలో సరోజినీ వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ..**

**భద్రాచలం,టౌన్ ప్రభాతవార్త:** ప్రజా సమస్యలపై ప్రజా పోరాటాలు నిర్వహించడమే అమర జీవీ కామ్రేడ్ గడ్డం మహాలక్షి ్మకి మనమిచ్చే ఘన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, సీనియర్ నాయకులు బీ.బీ.జి తిలక్ లు అన్నారు. రాజుపేట ఏ శాఖ సీనియర్ సభ్యురాలు అమరజీవి కామ్రేడ్ గడ్డం మహాలక్షి ్మ తొమ్మిదో వర్ధంతి సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో సరోజినీ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముందుగా మహాలక్షి ్మ చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ నాదెళ్ల లీలావతి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ కామ్రేడ్ గడ్డం మహాలక్షి ్మ పార్టీ పట్ల విశ్వాసంతో చివరి వరకు పని చేశారని అన్నారు. మార్క్సిస్టు పార్టీ సభ్యురాలుగా తాను పనిచేయడంతో పాటు తన కుటుంబ సభ్యులను కూడా పార్టీలో పనిచేయడం కోసం ప్రోత్సహించారని అందులో భాగంగానే తన కుమారుడు గడ్డం స్వామి పార్టీ పూర్తి కాలం కార్యకర్తగా పని చేస్తున్నారని అన్నారు. దేశంలో రోజురోజుకీ అసమానతలు పెరిగిపోతున్నాయని, కార్పొరేట్ శక్తులు దోపిడీ పెరిగిందని, మతతత్వ శక్తులు మతం పేరుతో కులం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నాయని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రజలను సమీకరించి పోరాటాలు నిర్వహించడమే కామ్రేడ్ మహాలక్షి ్మకి మనం ఇచ్చే ఘన నివాళి అన్నారు. ఇంకా పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు, డి సీతాలక్షి ్మ, పార్టీ సీనియర్ నాయకులు నాదెళ్ల లీలావతి లు మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు ఎన్ నాగరాజు కుంజా శ్రీనివాస్, ఉస్తేల జ్యోతి, ఎస్ భూపేంద్ర అజయ్ కుమార్ రాఘవయ్య పార్టీ సీనియర్ నాయకులు ఎం వి ఎస్ నారాయణ, సుబ్బలక్షి ్మ, మురళీ, శాఖా కార్యదర్శులు డి రామకృష్ణ, కాకా రమణ, జి నాగలక్షి ్మ, జి ఝాన్సీ, వై పూర్ణిమ దేవి, కొరసా రవి, కే రవీందర్ గడ్డం చందు వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## టీజీ టెట్ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ అమలు: పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:** జనవరి 3 నుండి జనవరి 20 వరకు ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని పరీక్ష కేంద్రాలలో నిర్వహించే టీజీ టెట్‌పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 7:30 గంటల నుండి సాయంత్రం 6:00 వరకు సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ యాక్ట్ 2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు తో పాటు ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ఇల్లందు ఏరియా డిసెంబర్ నెల బొగ్గు ఉత్పత్తి వివరాలు

**ఇల్లందు అర్బన్, జనవరి 1, ప్రభాతవార్త :**



ఇల్లందు ఏరియా జిఎం కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో డిసెంబర్ నెల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలను ఏరియా జి.యం వి.కృష్ణయ్య తెలిపారు. డిసెంబర్2025 నెలకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 5.30 లక్షల టన్నులకు గాను 2.71 లక్షల టన్నుల బొగ్గు తీసి మొత్తం 51 శాతం ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. అలాగే 1.56 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా ఆర్.సి.హెచ్.పి ద్వారా 1.13, ఇల్లందు ఏరియా లో మొత్తం 2.26 లక్షల టన్నుల బొగ్గు బట్వాడా చేయడం జరిగింది. అదేవిధంగా ఇల్లందు ఏరియాకు కేటాయించిన వార్షిక బొగ్గు లక్ష్యం 34.13 లక్షల టన్నులకు గాను 19.25 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేసి 56 ఉన్నాము. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన సంబంధిత అధికారులు, సూపర్వైజర్స్, యూనియన్ నాయకులకు మరియు ఉద్యోగులకు జి.యం ప్రత్యేకం అభినందనలు తెలిపారు.

## జనవరి 6 న వాహనల లక్కీడ్రా

**ఇల్లందు అర్బన్, జనవరి 1, ప్రభాతవార్త:**



సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా లోని కోయగూడెం లో 2 జూదీ నాన్ ఎ.సి హార్డ్ టాప్ జీపు అద్దె వాహనల కొరకు దరఖాస్తు చేసుకున్నవారు జనవరి 6 వ తేదీన సా.04.00 గంటలకు జి.యం కార్యాలయం లో లక్కీ డ్రా నిర్వహించడం జరుగుతుందని, ఏరియా జి.యం. వి.కృష్ణయ్య తెలిపారు. అట్టి ప్రకటన ద్వారా టెండర్లు వేసిన వారి సమక్షంలోనే లక్కీ డ్రా నిర్వహించి టెండర్ దారులను ఎంపిక చేయడం జరుగుతుందని, కావున టెండర్లు వేసిన అభ్యర్థులందరూ సకాలంలో లక్కీ డ్రా నిర్వహణలో హాజరు కావాలని ఇల్లందు ఏరియా జి.యం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎన్ ఎస్ ఎస్ విద్యార్థుల శ్రమదానం

**- నాలుగో రోజు ముమ్మర పనులు**


**చర్ల, జనవరి1,( ప్రభాతవార్త ):** ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు చేపట్టిన ( ఎన్.ఎస్.ఎస్ ) పొగ్రాం నేటికి నాలుగో రోజుకు చేరింది. గురువారం సుందరయ్య కాలనీలో జి.పి.ఎస్(అంగన్వాడీ కేంద్రం) వెనుక రోడ్ వర్షాకాలంలో నీట మునిగి సైడ్ డ్రైనేజీ లేక విద్యార్థులు స్థానిక ప్రజలు నానా అవస్థలు పడుతున్న విషయం తెలుసుకొని ఆ రహదారి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. గ్రామస్తుల సహకారంతో గ్రామానికి సమీపంలో ఉన్న గుట్ట నుండి ట్రాక్టర్ సహాయంతో మూడు రోజులపాటు సుమారుగా 25 ట్రిప్పుల గ్రావెల్స్ నితోలి రహదారిని నిర్మంచడం జరిగిందని ఎన్ ఎస్ ఎస్ పిఓ జి.సుధాకర్ తెలిపారు. రహదారి నిర్మాణానికి అవసరమైన గ్రావెల్ తోలకానికి ఇర్పా అర్జున్ ట్రాక్టర్ ను అందించారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. రహదారి నిర్మాణంతోపాటు నూతన డ్రైనేజి ని నిర్మించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం కృష్ణమోహన్ కృష్ణ వీరభద్రం గంగరాజు రమేష్ సమ్మయ్య బాబు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో న్యూఇయర్ సందడి

దమ్మపేట, జనవరి 1 (ప్రభాతవార్త):

మండల పరిధిలోని గండుగులపల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నూతన సంవత్సర సందడి నెలకొంది. అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణను పలువురు కలుసుకొని నూతన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే జారెకు పలువురు కాంగ్రెస్



నాయకులు, అధికారులు తదితరులు పుష్పగుచ్చాలు, స్వీట్లు అందజేయడంతో పాటు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల నమ్మకం, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికార యంత్రాంగం సమన్వయంతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతోందన్నారు. కొత్త సంవత్సరంలో కూడా ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తూ, ప్రతి గ్రామం, ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని స్పష్టం చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ప్రజాప్రతి నిధులు, అధికారులు, పార్టీ శ్రేణులు అందరూ కలిసి పనిచేస్తే అశ్వారావుపేట నియోజకవర్గం మరింత అభివృద్ధి దిశగా పయనిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో నియోజకవర్గంలోని ఐదు మండలాల నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన బిర్రం

అశ్వారావుపేట రూరల్, జనవరి 1 (ప్రభాతవార్త):

నూతన సంవత్సరం పురస్కరించుకొని మండల పరిధిలోని దిబ్బగూడెం



గ్రామంలోని గిరిజన వృద్ధులకు గురువారం మండల సీనియర్ నాయకులు బిర్రం వెంకటేశ్వరరావు దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రతి ఏడాది లానే ఈ ఏడాది ఆ గ్రామానికి వెళ్ళి పేద గిరిజన వృద్ధులకు చలికాలం వారికి అవసరమైన వృద్ధులకు బిర్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దిబ్బగూడెం సర్పంచ్ పండా రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పేటను కమ్మేసిన పొగమంచు ఇబ్బందులుపడ్డ వాహన దారులు

అశ్వారావు పేట రూరల్, జనవరి 1 (ప్రభాతవార్త):


అశ్వారావుపేట పట్టణాన్ని గురువారం పొగమంచు కమ్మేసింది. తెల్లవారుజామున దాదాపు 5 గంటల నుండి ఉదయం 10 గంటల వరకూ మంచు ప్రభావం ఉండటం విశేషం. దట్టంగా పొగమంచు కమ్మేయడంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మంచుతో రోడ్లు మూసుకుపోవడంతో వాహన దారులు లైట్లను వేసుకొని నడిపారు. కూలి పనులకు వెళ్ళే వారు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు మంచు ప్రభావంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు.



## సాయిబాబాను దర్శించుకున్న తాటి

దమ్మపేట రూరల్ జనవరి 1 (ప్రభాతవార్త):

నూతన ఆంగ్ల నామ సంవత్సరాన్ని పురస్కరించుకొని మండల



పరిధిలోని మందలపల్లి శిరిడి సాయిబాబాను మాజీ ఎమ్మెల్యే, మాజీ ట్రైకర్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు గురువారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కొత్త సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని సాయిబాబాను పూజించారు.

## తాళ్లగూడెంలో తిరుపతమ్మ తల్లి దీక్ష స్వాములకు అన్నదానం

కామేపల్లి, జనవరి 1 (ప్రభాతవార్త):

కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామం లో తిరుపతమ్మ తల్లి దీక్ష



స్వాములకు గురువారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. నూతన సంవత్సరం సందర్భంగా పుచ్చకాయల రామకృష్ణ సుజాత దంపతులు అన్నదానం నిర్వహించారు. వారిని వారి కుటుంబాన్ని అమ్మ వారు చల్లగా చూడాలని ఈ సందర్భంగా స్వాములు ఆకాంక్షించారు.

## సత్ ప్రవర్తనతో మెలిగి ఆదర్శవంతమైన జీవనం సాగించండి

### విచారణ గురువులు రెవ.జి.ప్రవీణ్ కుమార్

కామేపల్లి,జనవరి 1 (ప్రభాతవార్త):

సమాజంలో ప్రతి ఒక్కరు సత్ ప్రవర్తనతో మెలిగి ఆదర్శవంతమైన జీవనం సాగించాలని కారేపల్లి విచారణ గురువులు రెవ.జి.ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. నూతన సంవత్సరంను పురస్కరించుకుని కామేపల్లి ఆర్ సి ఎం చర్చిలో గురువారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రైస్తవ సోదరులకు స్వీట్లను పంపిణీ చేసి న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. వేదుకల ప్రాధాన్యతను వివరించారు. క్రీస్తు సందేశంను చాటిచెప్పారు. క్రైస్తవ సోదరులు జీవిత సందేశానికి అనుగుణంగా నడుచుకుని క్రీస్తు ప్రేమలో జీవించాలని కోరారు. నడవడిక, జీవనవిధానం, ఆధ్యాత్మికత అందరికీ స్ఫూర్తినిచ్చేదిగా ఉండా లన్నారు. క్రమం తప్పకుండా ప్రార్థన జీవితాన్ని గడపటం మోక్షమార్గానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనల్లో భారీ సంఖ్యలో పాల్గొన్నారు. జీసస్, నూతన సంవత్సర గీతాలను ఆలపించారు. ఘనంగా నిర్వహించిన ఈ వేడుకల్లో పంతులు శీలపాక వీరభద్రం, శీలపాక శేషయ్య, చిలుముల ఆనంద రావు, రాకేష్, మార్కపూడి రాంబాబు, శీలపాక మహేష్, బుట్టి గోపి, బుట్టి నాగరాజు, చిప్పలపల్లి మార్కు, మాగంటి సందీప్, బిక్షం, చిప్పలపల్లి వెంకటేశ్వర్లు, చిలుముల సిలవరాజు, శీలపాక సునీత, చిలుముల ఉపేంద్రమ్మ, శీలపాక సత్యవతి, బుచ్చమ్మ, చిలుముల భాగ్యమ్మ, మాగంటి నాగమణి, చిప్పలపల్లి అలివేలు, నాగలక్ష్మి, మహేష్, చిప్పలపల్లి ఉష, చిలుముల వీరమ్మ, దొడ్డిగర్ల ఆరోగ్యం, షాహిన, బుట్టి ప్రమీల, మార్కపూడి కుమారి, శీలపాక మాధవి, కురం రాంబాయమ్మ, మేదర లక్ష్మి, తేలూరి కురవమ్మ, సైదమ్మ, తదితరులు పాల్గొన్నారు. తొలుత మార్కపూడి రాంబాబుకుమారి దంపతుల కుమార్తె మార్కపుడి జాస్మి బర్త్ డే వేడుకలను కూడా ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.






## టన్ను పామాయిల్ గెలల ధర రూ.19,694

అశ్వారావుపేట రూరల్, (ప్రభాతవార్త)

డిసెంబర్ నెలకు గాను టన్ను పామాయిల్ గెలల ధర స్వల్పంగా



పెరిగింది. తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ అధికారులు డిసెంబర్ నెలకు గాను టన్ను పామాయిల్ ధర రూ.19, 694లు నిర్ణయిస్తూ గురువారం ధరను ప్రకటించారు. గతనెలలో టన్ను ఒక్కంటికి పామాయిల్ ధర రూ.19,595లు ఉండగా ప్రస్తుతం రూ.96లు పెరిగి రూ.19,694లుగా ఆయిల్‌ఫెడ్ అధికారులు నిర్ణయించారు

## మాజీ సర్పంచ్ దార తాతృత్వం

**గతంలోనే 300 గజాలు..**

**నేడు మెకానిక్ల భవనానికి మరో 200 గజాలు స్థలం కేటాయింపు**

**ఓడినా సడలని సేవా గుణం.. మాట తప్పని నైజం**

దమ్మపేట జనవరి 1 (ప్రభాతవార్త)

రాజకీయాల్లో గెలుపోటముల కంటే ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడటమే గొప్ప గుణమని బిఆర్ఎస్ నాయకుడు, దమ్మపేట మాజీ ఉప సర్పంచ్ దారా యుగంధర్ చాటిచెప్పారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందినప్పటికీ, నాడు తాను ఇచ్చిన హామీని నెరవేర్చి అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. మండల కేంద్రంలోని మోటార్ మెకానిక్ సంఘం సభ్యుల చిరకాల కోరికైన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఆయన తన సొంత భూమిని కేటాయించారు. దారా యుగంధర్ దాతృత్వం ఈనాటిది కాదు. గతంలోనే ఇదే ప్రాంతంలో సామాజిక అవసరాల కోసం (కమ్యూనిటీ సెంటర్ నిర్మాణం నిమిత్తం) 300 గజాల విలువైన స్థలాన్ని ప్రభుత్వానికి దానం చేసి తన ఉదారతను చాటుకున్నారు. తాజాగా మెకానిక్ సోదరుల ఇబ్బందులను గమనించి, మార్కెట్ యార్డ్ వీధిలో మరో రూ 6 లక్షల



విలువ చేసే 200 గజాల స్థలాన్ని గురువారం వారికి అప్పగించారు. మొత్తంగా 500 గజాల విలువైన భూమిని ప్రజావసరాల కోసం కేటాయించి గ్రామాభివృద్ధిలో తనవంతు బాధ్యతను చాటుకున్నారు. పదవులు ఉన్నా లేకున్నా ప్రజల మధ్యే ఉంటూ సేవ చేయడమే తన లక్ష్యమని ఈ సందర్భంగా యుగంధర్ పేర్కొన్నారు. తమ విన్నపాన్ని మన్నించి పెద్ద మనసుతో భూమిని దానం చేసినందుకు గాను మోటార్ మెకానిక్ యూనియన్ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించి, మిఠాయిలు తినిపించి కృతజ్ఞతలు తెలిపారు. పదవిలో లేకపోయినా అడగగానే స్పందించిన ఆయన సేవా దృక్పథాన్ని గ్రామస్తులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మెకానిక్ సంఘం గౌరవ అధ్యక్షుడు ఇలవరోలు కిరణ్ బాబు(చిన్ని), అధ్యక్షుడు ఎస్కే మస్తాన్, ఉపాధ్యక్షుడు లోకేష్, శ్రీనివాసాచారి, యేసు, నవీన్, భాను, మణికంఠ, పాండు, వినోద్, ప్రకాష్, రమేష్, జానీ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కేలండర్ ఆవిష్కరణ

తల్లాడ, జనవరి 01, (ప్రభాతవార్త)

దాసరి పద్మ స్మారక యువజన సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర కేలండర్‌ను సినీ దర్శకులు రేలంగి నర్సింహారావు, ఎస్వీ కృష్ణారెడ్డిలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాసరి నారాయణరావు, పద్మ దంపతుల స్మారకార్థం యువజన సంఘంను ఏర్పాటు చేసుకుని సామాజిక కార్యక్రమాలు రూపొందించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గూడా రామకృష్ణ, అడపాల నరసింహారావు, జి. నరేష్, డి. అజయ్‌కుమార్, టి.నరసింహారావు, ఆర్.శ్రీనివాసరావు, కే లక్ష్మణ్ పాల్గొన్నారు.

## సరికొత్త..పలకరింపు

**ఏన్కూరు, జనవరి 01,(ప్రభాతవార్త :**

జీవన చక్రంలో..కాలచక్రం గిర్రున తిరిగింది..కళ్లు మూసి తెరిచేలోపు ఏడాది ఇట్టే గడిచిపోయింది.కష్ట సుఖాలు..మంచి చెడులు..తీపి చేదు..అనుభవా లతో ఏడాదంతా నవరసాల భావాలతో మిళితమై కాల గర్భములో కలిసి పో యింది.గత సంవత్సరానికి హార్దికంగా గుడ్ బై చెప్పేశాం..ప్రజలంతా ఆయు రా రోగ్యాలు..అష్టైశ్వర్యాలతో తులతూగడానికి..2026 సాంకేతం కానుంది. కొత్తసంవత్సరం..కాంగోత్త సంవత్సరం వచ్చింది..వచ్చేసింది.ముంగిట్లో..ముగ్గే రంగులద్దుకుంది.. నోరుతీపి చేసే కబుర్లు ఎన్నోతెచ్చింది..ఆశలు ఆశయాలు.. లక్ష్యాలు.. గమ్యాలతో..కాలంతోపాటు కలిసి వెళ్ల మంటుంది..కాదు పొమ్మం టే వెనుక బడతానంటుంది.నిరక్ష ్యం..జాడ్యాలను వదులుకోమంటుంది..ని లు వెత్తు పట్టుదలతో ముందు కెళ్ల మంటుంది..ఆత్మీయ అభిమానాలను పం చుతూ..శుభాకాంక్షలు తెలుపుతూ స్వాగతం పలికిన మీరు యాడాదంతా చ ల్లగా ఉండాలని ఆశిస్తూ అంటూ వచ్చేసింది..2026.ఏన్కూరు మండల వ్యా ప్తంగా 2026 నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు.జవరి ఒకటవ తేదీ గడియలు సమీపించక ముందే సంబరాలకు సిద్ధమైన యువత ఏన్కూరుతో పాటు పలు గ్రామాలలో తిరుగుతూ సెల్ ఫోన్ లో 12:00 గంట లకు అలారం పెట్టుకు ని..అలారం మోగిందే తడువుగా 2026 సంవత్సర గ డియల్లోకి ప్రవేశించడంతో హ్యాపీ న్యూ ఇయర్..వెల్కమ్ టూ 2026 అంటూ గుడ్ బై 2025 సంవత్సరం అంటూ కేరింతలు కొట్టారు.గ్రామాలలో యువకు లు బాణసంచా కాల్చారు.మహిళలు.. యువతులు ఇండ్ల ముందు నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ ఆకర్షణీయమైన రంగులతో ముగ్గులు వేశారు. ముచ్చట్లతో యువతులు బిజీ బిజీగా కనిపించారు.దీంతో వారి కుటుంబా లలో ఆనందం వెల్లీ విరిసింది.పల్లె..పట్టణం..అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు నూతన ఉత్సవంతో 2026 ను ఆహ్వానించారు.మండలంలోని వివిధ గ్రామా లలోని దేవాలయా లలో గురువారం నూతన సంవత్సరం సందర్భంగా దేవాలయాలలో వేద పండితులు స్వామివార్లకు ప్రత్యేక అభిషేకాలు..పూజలు నిర్వహించారు.గార్ల ఒడ్డు గ్రామంలోని శ్రీలక్ష్మీ ్మనరసింహస్వామి దేవాలయంలో.. తిమ్మారావుపేట..తూతక్కలింగన్నపేట గ్రామాలలోని శ్రీ సీతారామ చంద్రస్వా మి దేవాలయాలలో..ఏన్కూరు గ్రామంలోని శ్రీ నాగ శివ సాయి క్షేత్రము నం దు నెలకొనియున్న శ్రీ అన్నపూర్ణ సమేత..కాశీ విశ్వేశ్వర స్వామి శివాలయం లో..శ్రీ షిరిడి సాయి బాబా మందిరంలో..శ్రీ కోదండ రామాలయంలో..చెరువు కట్ట బజారులోని ద క్షి ణముఖ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో..శ్రీమద్వి రాట్ పోతులూరి వీ రబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో..రేపల్లెవాడనాచారం గ్రామాల మధ్య వీరభద్రుని స్వామి గుట్టపై వెలిసిన అద్భుత శ్రీ వెంకటేశ్వర స్వామి..పద్మావతి అమ్మవార్ల దేవాలయాలలో..హిమాంనగర్ గ్రామంలోని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో..భక్తులు వేకువ జామునే నిద్ర లేచి..ఇండ్లను శుభ్ర పరచుకొని..తలంటు స్నానాలను ఆచరించి..నూతన దు స్తులు ధరించి స్వామివార్లకు..ప్రత్యేక అభిషేకాలు..పూజ కార్యక్రమాలు నిర్వ హించారు.దీంతో మండలంలో వివిధ దేవాలయాలలో భక్తులతో సందడి వా తావరణం నెలకొని ఉంది.



## శ్రీ లక్ష్మి నరసింహా స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**ఏన్కూరు,జనవరి 01,ప్రభాత వార్త :**

2026 నూతన సంవత్సరం సందర్భంగా సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వర రావు గార్లఒడ్డు గ్రామంలోని శ్రీ లక్ష్మీ ్మ నరసింహస్వామి దేవాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.నూతన ఆంగ్ల సంవత్సరం శుభ సం దర్భంగా ఉదయం నుంచే దేవాలయంలో భక్తుల రద్దీ నెలకొంది.ప్రధానంగా శ్రీ లక్ష్మీ ్మ నరసింహా స్వామికి పంచామృత అభిషేకాలు..అలంకార సేవలు ప్రత్యేక పూజలను దేవాలయం వేదపండితులు బీటుకూరి వేణుగోపాలచార్యులు.. బీటుకూరి నాగరా జాచార్యులు..కిషోర్ కుమార్ చార్యులు వేద మంత్రోచ్చా రణలతో మధ్య తదితర కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్థ ప్ర సాదాలను పంపిణీ చేశారు.గ్రామ పెద్దలు..దేవాలయం కమిటీ సభ్యు లు..భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సంవత్సరంలో సుఖసంతోషాల తో ఉండాలని..గ్రామం సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు.అనంతరం దేవాల యం కమిటీ సభ్యులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావుకు శాలువా కప్పి సన్మానిం చారు.



## టీ డబ్ల్యూ జెఎఫ్ యూనియన్ మరింత అభివృద్ధి చెందాలి.

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోతు లచ్చిరాం నాయక్.**

**ఏన్కూరు,జనవరి 01,ప్రభాత వార్త :**

టీ డబ్ల్యూ జె ఎఫ్ యూనియన్ మరింత అభివృద్ధి చెందాలనీ ఏన్కూరు వ్య వ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోతు లచ్చిరాం నాయక్ కోరారు.20 26 నూతన సంవత్సర సందర్భంగా మండల కేంద్ర మైన ఏన్కూరులోని మం డల ప్రజా పరిషత్ (ఎంపీడీవో)కార్యాలయం ఎదురుగా టీ డబ్ల్యూ జెఎఫ్ యూనియన్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కా ర్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏన్కూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుగు లోతు లచ్చిరాం నాయక్ హాజరై కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గుగులోతు లచ్చిరాం నాయక్ మాట్లాడుతూ..విలేఖర్ల అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.మండలంలో పని చేస్తున్న గ్రామీ ణ ప్రాంత విలేఖరులు అందరూ ఐక్యంగా ఉండాలని టీ డబ్ల్యూ జెఎఫ్ యూ నియన్ మరింత బలోపేతం అయ్యే విధంగా ప్రతి ఒక్కరు పని చేయాలని ఆ యన సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం విలేఖరుల సంక్షేమం కోసం పాటు ప డుతుందని లచ్చిరాం నాయక్ అన్నారు.ఈ కార్యక్రమంలో రైతుబంధు మం డల మాజీ కన్వీనర్,మేడా ధర్మారావు,పాత్రికేయులు,ధీరావత్ సందీప్ ,శివ కుమార్,గోపి కృష్ణ,అశోక్ రెడ్డి,రమేష్,బావు సింగ్,వినోద్,మంజీలాల్,సాయి పాల్గొన్నారు.






## నూతన సంవత్సరంలో ప్రతి కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లి విరియాలి

**ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాప మురళీకృ నిరుపేద మహిళకు కుట్టు మిషన్ అందజేత**

**వైరా టౌన్ జనవరి 1 (ప్రభాతవార్త)**

నూతన సంవత్సరంలో ప్రతి కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లి విరియాలని డాక్టర్ కాప మురళీకృష్ణ ఆకాంక్షి ంచారు.వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యురాలు పదిమల పుష్పలత జన్మదిన వేడుకలు సాయిబాబా మందిరంలో నూతన సంవత్సరంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిరుపేద మహిళ అయిన ఐదో వార్డుకు చెందిన కుల్సంబికి వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై. బుచ్చి రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ చేతుల మీదుగా.కుట్టు మిషన్ ను గురువారం అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ జీవన ఉపాధి కోసం కుట్టు శిక్షణలో శిక్షణ పొందిన మహిళలను ఆదుకోవాలని ఉద్దేశంతో లయన్స్ క్లబ్ లో నుండి కుట్టు మిషన్లు గత నాలుగు సంవత్సరాలుగా అందిస్తున్నామని తెలిపారు. ప్రతి మహిళ సద్వినియోగం చేసుకొని కుటుంబ జీవనోపాధికి తోడ్పడాలని పేర్కొన్నారు. ఈ నూతన సంవత్సరం 2026లోకి గురువారం నాడు అడుగుపెడుతున్న లయన్స్ క్లబ్ కుటుంబ సభ్యులకు మండల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఏడాది కొత్త ఆశలు కొత్త కోరికలు కొత్త లక్ష్యాలు కొత్త ఆశయాలు కొత్త నిర్ణయాలు కొత్త వేడుకలు కొత్త ఉత్సాహంతో ప్రజలందరూ కలకాలం ఉండాలని వారు పేర్కొన్నారు. ఈ సంవత్సరం ఆనందాలు ప్రతి కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లి విరియాలని అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం పదిమల పుష్పలత జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి సభ్యులందరూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు, జిల్లా విజన్ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు, జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు, క్లబ్బు మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత,ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ చింతలపూడి వెంకటేశ్వరరావు, క్లబ్బు వైస్ ప్రెసిడెంట్ రంగా సత్యనారాయణ, లయన్స్ క్లబ్ సభ్యులు మాదినేని దుర్గాప్రసాద్, నల్లమోతు లక్షీ ్మనారాయణ, సాయిబాబా మందిరం కమిటీ కోశాధికారి లగడపాటి బోస్ తదితరులు పాల్గొన్నారు.




## మాదారం పంచాయితీ నూతన సంవత్సర వేడుకలు

**పంచాయితీ అభివృద్ధికి సేవకురాలుగా పనిచేస్తా**

**మాదారం గ్రామ సర్పంచ్**

**కారేపల్లి జనవరి 1 ప్రభాతవార్త**

గ్రామపంచాయతీ అభివృద్ధికి సేవకురాలుగా పనిచేస్తానని మాదారం గ్రామ సర్పంచ్ అజ్మీర ఉమారాణి అన్నారు. సింగరేణి మండలం మాదారం గ్రామం రామాలయం వద్ద 2025 సంవత్సరంకు కు గుడ్ బై చెప్తూ నూతన సంవత్సరమును స్వాగతిస్తూ గురువారం నూతన సంవత్సర వేడుకలు (2026 )ఘనంగా నిర్వహించారు. మాదారం గ్రామ సర్పంచ్ అజ్మీర ఉమారాణి గ్రామస్తుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు



.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూఈ సంవత్సరంలో మీరు అందరూ గొప్ప విజయానందించి ఈ గ్రామానికి సర్పంచ్ అనే గౌరవం కల్పించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పంచాయతీకి ఒక సేవకురాలుగా పనిచేస్తానని వచ్చే సంవత్సరంలో ఈ గ్రామంలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా ఉంటానని, మీకు, మీ వాడకు ఎలాంటి సమస్య వచ్చినా ఎల్లవేళలా అందుబాటులోమీ సమస్యలను నా సమస్యలుగా భావించి సేవలందిస్తానని తెలిపారు ., రాబోయే నూతన సంవత్సరంలో మీరు, మీ కుటుంబ సభ్యులు, , ఆరోగ్యంతో ఉండాలని కోరు కుంటున్నట్లు తెలిపారు. నన్ను మీ కుటుంబంలో ఒక ఆడబిడ్డగా ఆదరిస్తారని ఆశిస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అజ్మీర్ నరేష్ నాయక్ గుర్రం కిట్టు కిలారి వెంకటేశ్వర్లు కిలారి అప్పారావు లక్షి ్మ చిలకబాబు పోతన బోయిన రవి బాలాజీ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు...

## - హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ మట్ట..

సత్తుపల్లి జనవరి 1 ప్రభాతవార్త :



నూతన సంవత్సర సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురు వారం కొత్త సంవత్సరం వేడుకలు టి పీసీసీ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే డాక్టర్ మట్టరాగమయి దయానందు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున హాజరై కేక్ కట్ చేసి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు ఎమ్మెల్యే తెలియజేశారు. కొత్త సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో మంచిగా ఉండాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ కేక్ కట్ చేసి అందరికి నూతన సంవత్సరశుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ఎమ్మెల్యే కే అభినందనలు తెలిపిన అధికారులు....కొత్త సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ను క్యాంప్ కార్యాలయంలో



గురువారం ప్రభుత్వ శాఖలకు చెందిన పలువురు అధికారులు పుష్పగుచ్చాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జె శ్రీనివాసరావు, సత్తుపల్లి రూరల్ సీఐ ఎమ్ ముత్తలింగం, పెనుబల్లి, ఎంసూర్ ఎస్ఐలు వెంకటేష్, కవిత, తదితర శాఖల అధికారులు ఎమ్మెల్యేని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



# జేవిఆర్ ఓసిలోని కార్మికులకు పదోన్నతులు..

## - పదోన్నతి పత్రాలు అందించిన జిఎం శ్రీనివాస్..

సత్తుపల్లి జనవరి 1 ప్రభాతవార్త :

సత్తుపల్లి ఏరియాలోని జలగం వెంగళరావు ఓపెన్ కాస్ట్ గని లో 8 సంవత్సరాలు పూర్తి చేసుకున్న 27 మంది కార్మికులకు సర్వీస్ లింకేడు ప్రమోషన్ కల్పించారు. అలాగే పంపు ఆపరేటర్స్ ముగ్గురికి, కన్వేయర్ ఆపరేటర్ ఎనిమిది మందికి టైం రేటెడ్ వేకెన్సీ ద్వారా ప్రమోషన్ పొందిన వారు కూడా ప్రమోషన్ ఆర్డర్ కాపీలను జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ కొత్త సంవత్సరం సందర్భంగా గురువారం ఆర్డర్ కాపీలను అందించారు. అనంతరం కార్యాలయంలో జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ కేక్ కట్ చేసి జే వి ఆర్ఓసి కార్మికులకు అందరకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఆఫీసర్ ఎన్ వి ఆర్ ప్రహ్లాద్, ప్రాజెక్టు ఇంజనీర్ డి శ్రీనివాసరావు, ఎస్ ఓ ఎం బి రాజేశ్వరరావు, కళ్యాణ్ రామ్, ఎల్బైర్ అధికారులు దార కావ్య, కె శ్రీనివాస్, ఏఐటి యుసి బ్రాంచ్ సెక్రటరీ ఎస్ సుధాకర్, ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ ఎన్ రామారావు, జేవిఆర్ ఉద్యోగులు కార్మికులు హాజరైనవారిలో ఉన్నారు.

# నూతన సంవత్సరం కేక్ కట్ చేసిన సీఐ, ఎస్ఐలు

పెనుబల్లి, జనవరి 01, ప్రభాతవార్త



పెనుబల్లి మండల ప్రజలు ఈ నూతన సంవత్సరం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, రైతులు, మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ విఎం బంజర్ పోలీసులు కేక్ కట్ చేసి మండల ప్రజలకు అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా వి ఎం బంజర్ రూరల్ సిఐ ముత్తిలింగం, ఎస్సై ఎన్ వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది నూతన సంవత్సర కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలను జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెనుబల్లి ఇంచార్జి తహశీల్దార్ బాధ్యతలు స్వీకరణ

పెనుబల్లి, జనవరి 01, ప్రభాతవార్త:



పెనుబలి ఇంచార్జ (ఎఫ్ఎసి) తహశీల్దార్ గా వీరభద్రు నాయక్ నూతన సంవత్సరం మొదటి రోజు గురువారం బాధ్యతలు స్వీకరించారు ఖమ్మం కలెక్టరేట్ లో డిటిగా పనిచేస్తున్న వీరభద్రు నాయక్ నియమితులయ్యారు. ఇక్కడ తహశీల్దార్ గా పనిచేసిన శ్రీనివాస్ యాదవ్ ఇటీవల భూ వివాదంలో సస్పెండ్ అయ్యారు. ఆయన స్థానంలో ఎఫ్ఎసి ఇన్చార్జిగా వీరభద్ర నాయక్ నియమితులయ్యారు.

# గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలి...

## - ఫోటోగ్రాఫర్‌గా పనిచేస్తూ సర్పంచ్‌గా ఎన్నికైన రవి వర్మకు సన్మానం

**దుమ్ముగూడెం .ప్రభాతవార్త:** ఫోటోగ్రాఫర్ గా కొనసాగుతూ ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించిన దుమ్ముగూడెం మండలం గౌరవరం గ్రామపంచాయతీ సర్పంచ్ శ్యామల రవివర్మను దుమ్ముగూడెం మండల ఫోటోగ్రాఫర్లు శుక్రవారం సన్మానించారు గౌరవరం గ్రామంలో జరిగిన ఒక కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా నాయకుడు పుట్ట రామ్మూర్తి ఆధ్వర్యంలో రవి వర్మను శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా మండల ఫోటోగ్రాఫర్స్ యూనియన్ అధ్యక్షుడు మహేంద్రనాథ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని తద్వారా మంచి పేరును సంపాదించుకోవాలని ఆశాభావం వ్యక్తం



చేశారు దుమ్ముగూడెం మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ లో కోశాధికారిగా పని చేస్తున్న రవివర్మ సర్పంచ్ గా ఎన్నికవ్వడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా నూతన సర్పంచికి శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ఫోటోగ్రాఫర్స్ కార్యదర్శి దరిశెట్టి రవి పవన్ కుమార్ గంగరాజు జంపన్న సందీప్ జంపన్న నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




# రోడ్డు నియమాలు పాటిస్తూ, వాహనం నడిపితే ప్రమాదాలు నివారించవచ్చు...

## - సత్తుపల్లి డిపోలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు ప్రారంభంలో ఎస్సై ప్రదీప్...

సత్తుపల్లి జనవరి 1 ప్రభాతవార్త:



రోడ్డు నియమాలు పాటిస్తూ ప్రతి వాహనదారుడు ఏకాగ్రతతో నడిపితే ప్రమాదాలు నివారించవచ్చని ఎస్ఐ ప్రదీప్ డ్రైవర్లకు సూచించారు.జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా సత్తుపల్లి ఆర్టీసీ డిపోలో గురువారండ్రైవర్లకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొనిప్రసంగించారు.ముఖ్యంగా పెద్ద వాహనాలు నడిపే డ్రైవర్లు చాలా ఏకాగ్రతగా వాహనాలు నడిపినట్లయితే ప్రమాదాలు జరిగే అవకాశం తక్కువగా ఉంటుంది అని అన్నారు. రోడ్డు నియమాలు విధిగా పాటించాలి అని ఈ సందర్భంగా డ్రైవర్లకు ఎస్సై ప్రదీప్ సూచించారు. డిపో మేనేజర్ ఊటుకూరి.సునీత మాట్లాడుతూ సరి అయిన నిద్ర, సరి అయిన ఆహారం తీసుకుని ప్రతి ఒక్క డ్రైవరు నియమాలు పాటిస్తూ విధులు నిర్వహించాలని ఆమె సూచించారు. భద్రంగా డ్రైవ్ చేయండి సురక్షి తంగా ఉండండి,కుడివైపు నుండి మాత్రమే వాహనాన్ని దాటాలి అని ఈ సందర్భంగా అన్నారు.తాగి వాహనాన్ని నడపడం చాలా నేరమని ప్రతి ఒక్క డ్రైవర్ మద్యపానం తీసుకొని వాహనాన్ని నడపకూడదు అని ఆమె డ్రైవర్లకు సూచించారు. మనము జాగ్రత్తగా వాహనాన్ని నడుపుతూ ఎదురుగా వస్తున్న వాహనాన్ని కూడా జాగ్రత్తగా గమనించాలి అని ఈ సందర్భంగా డ్రైవర్లకు సూచించారు. ప్రమాదాల నివారణలు డ్రైవర్ల పాత్ర చాలా ముఖ్యమని ఏకాగ్రతతో వాహనాన్ని నడిపి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని డ్రైవర్ లను ఈ సందర్భంగా డి ఎం కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పి విజయ శ్రీ, వెల్ఫేర్ కమిటీ మెంబర్ సైదిరెడ్డి డ్రైవర్లు ఏడీసీలు సిబ్బంది పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల పాకెట్ డైరీని ఆవిష్కరించిన డాక్టర్ దయానంద్....

సత్తుపల్లి జనవరి 1 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రచురించిన 2026 నూతన సంవత్సరం పాకెట్ డైరీని ఆషా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ గురువారం ఆవిష్కరించారు. సంఘ అధ్యక్షులు ఎస్.కేశవరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో దయానంద్ మాట్లాడుతూ జిల్లాలో తొలిసారిగా డైరిని విశ్రాంత ఉద్యోగులకు ఉపయోగపడే సమాచారంతో ప్రచురించినందుకు అభినందనలు తెలిపారు.అనంతరం డైరి ప్రచురణకు సహకరించిన విశ్రాంత ఉపాధ్యాయులు బలుసు అచ్చయ్యను శాలువాతో సత్కరించారు. సత్తుపల్లిలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యాలయంలో కూడా కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుక జరుపుకున్నారు. కార్యక్రమంలో యూనిట్ నాయకులు ఏయస్. ప్రకాశరావు, బూరుగుదాసు, సాంబశివరెడ్డి, కమలకుమారి, మధుసూదనరాజు, యోగానంద్, తదితరులు పాల్గొన్నారు.



## చావా అజయ్ ఆకస్మిక మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు!!

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు!!వెల్లడి

*నేలకొండపల్లి, జనవరి 1 ప్రభాతవార్త :*

మోటాపురం గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు చావా అజయ్ కుమార్(61) ఆకస్మిక మరణం సిపిఎం పార్టీకి తీరని లోటని ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు వెల్లడించారు. సిపిఎం సీనియర్ నాయకులు చావా అజయ్ కుమార్ గుండె పోటుతో మృతి చెందారు. మృతి చెందిన చావా అజయ్ కుమార్ భౌతికకాయాన్ని గురువారం ఆయన సందర్శించి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ సిపిఎం సీనియర్ నాయకులు చావా అజయ్ కుమార్ పార్టీ పట్ల అత్యంత విశ్వాసం, అంకితభావంతో సిపిఎం పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. భవిష్యత్తులో సిపిఎం పార్టీని అగ్రభాగంలో నిలపడంతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పై ఉద్యమించటమే చాలా అజయ్ కుమార్ కు ఇచ్చే ఘనమైన నివాళి అని ఆయన అన్నారు. మృతుడు చావా అజయ్ కుమార్ భౌతికకాయాన్ని సందర్శించిన వారిలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్, జిల్లా నాయకులు బండి పద్మ, నేలకొండపల్లి, కూసుమంచి మండల కార్యదర్శులు కేవి రామిరెడ్డి, తోటకూరి రాజశేఖర్, పార్టీ నాయకులు ఏలూరి రంగారావు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, బెల్లం లక్షి ్మ, ఇంటూరి అశోక్, మోటాపురం గ్రామ సర్పంచ్ ఏలూరి రామారావు,!! తాళ్లూరి శ్రీనివాసరావు, భూక్య వీరు నాయక్, రామచంద్రు, మందుల లక్ష ్మయ్య, సిపిఐ రాష్ట్ర నాయకులు భాగం హేమంతరావు, భాగం నరసింహారావు, భాగం కిషన్ రావు, టిడిపి నాయకులు ఏలూరి శ్రీనివాసరావు, భాగం మురళి, చావ హరి, బిఆర్ఎస్ నాయకులు బెల్లం పుల్లయ్య, బిజెపి జిల్లా నాయకులు నున్నా రవికుమార్, కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు, బెల్లం వాసు, గుడిమళ్ల మధు తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా నూతన సంవత్సర ప్రారంభ సంబురాలు

*నేలకొండపల్లి, జనవరి 1 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో నూతన సంవత్స ర ప్రారంభ వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంగాపురంతండాలో వరి నాట్లు వేసే కూలీలు పొలాల వద్దనే కేక్ కట్ చేసి నూతన సంవత్స ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కూలీలు ఈ ఏడాది అంతా కలిసిరావాలని రైతులు, కూలీలు సంతోషంగా ఉండాలని కోరుతూ మహిళ కూలీలు సంబురాలు చేశారు. పలు చర్చిలలో తెల్లవారు జామున నుంచే సంబురాలు చేపట్టారు. కోనాయిగూడెం గ్రామంలో కాంగ్రెస్ నాయకురాలు తిగుళ్ల భవాని ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాకనాటి కన్నారెడ్డి, చెరుకుపల్లి రాజేష్, మందడి నాగశ్రీను, వుల్లోజి ప్రభుదాసు, మేకల ఆర్జున్. చెరుకుపల్లి ఉపేందర్ ,కొత్తపల్లి నవీన్, తోట సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## మదర్ సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో పేదలకు రగ్గులు పంపిణీ.

*తిరుమలాయపాలెం, జనవరి 01(ప్రభాత వార్త)*

మదర్ సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నూతన సంవత్స ర సందర్భంగా తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని 100 మంది పేదలకురగ్గులను పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా మదర్ సేవా ట్రస్ట్ చైర్మన్ మందడి ఇజ్రాయిల్ మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో చలి ఎక్కువగా ఉండడంతో వృద్ధులు చిన్నపిల్లలు ఇబ్బంది పడుతున్నారని, తగ్గిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో పేదలు ఎటువంటి అనారోగ్య సమస్యలు వచ్చినా ఆస్పత్రికి వెళ్లి చూపించుకోవాలన్నారు. ఆరోగ్యం పట్ల నిరక్ష ్యం చేయవద్దని సూచించారు. తాగునీరు మరగపెట్టి తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గండమల్ల ఐశయ్య,అరుణ, వినోద, తదితరులు పాల్గొన్నారు. ఎన్నో సంవత్స రాలుగా వేలాది మంది పేద ప్రజలకు మదర్ సేవా ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు చైర్మన్ మందడి ఇజ్రాయిల్ ను ను తిరుమలాయపాలెం మండల ప్రజలు అభినందిస్తున్నారు. ఇలాగే మరెన్నో కార్యక్రమాలు చేయాలని కోరుచున్నారు. మదర్ సేవ ట్రస్ట్ చైర్మన్ మందడి ఇజ్రాయిల్ తను నమ్మిన సిద్ధాంతం కోసం, పేద ప్రజల బాగు కోసం ఇలాగే ముందుకు పోతానని, మండలంలోని పేద ప్రజలకు ఎవరికీ ఏమీ అవసరం ఉన్నా మదర్ సేవ ట్రస్టును సంప్రదించవలసిందిగా సూచించారు.



## వరి రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలి

### మండల వ్యవసాయ శాఖ అధికారిణి రామడుగు వాణి

*కూసుమంచి, జనవరి 1 (ప్రభాతవార్త) :*

వరి సాగు చేసే రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని మండల వ్యవసాయ అధికారిని రాముడు రైతులకు సూచించారు. గురువారం కూసుమంచి మండలంలోని తురకగూడెం గ్రామంలో గణపరపు ఉపేందర్ అనే రైతు వ్యవసాయ క్షేత్రంలో డ్రమ్ సీడర్ ద్వారా నేరుగా వరి విత్తే విధానాన్ని మండల వ్యవసాయ అధికారి శ్రీమతి రామడుగు వాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేరుగా విత్తే పద్ధతులైనటువంటి వెదజల్లడం, డ్రం సీడర్ లాగడం, సీడ్ కం ఫర్టి డ్రిల్లు పద్ధతులను అవలంబించడం ద్వారా ఖర్చు తగ్గించుకోవచ్చని సూచించారు. ఈ పద్ధతుల ద్వారా విత్తనాలపై పెట్టే ఖర్చు సగానికి సగం తగ్గడంతో పాటు నాటుపెట్టేందుకు కూలీల ఖర్చు కూడా తగ్గుతుందని సుమారు ఎకరానికి రూపాయలు 7000 నుండి 8000 వరకు ఆదా చేయవచ్చని అంతేకాకుండా నాటు పెట్టే విధానం లేనందువలన పంట కాలం 10 నుండి 15 రోజులు ముందుగా వస్తుందని, కూలీల కొరత సమస్యను కూడా అధిగమించవచ్చని తెలిపారు. కావున అధిక సంఖ్యలో రైతులందరూ సులువైన ఈ పద్ధతులను అవలంబించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడిని సాధించవచ్చు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి జానీ, రైతులు పాల్గొన్నారు.






## ప్రపంచ తెలుగు మహా సభలకు కొత్తపల్లి కృష్ణారావు కు ఆహ్వానం

*కామేపల్లి, జనవరి 1 ప్రభాతవార్త:*



ఆంధ్ర సారస్వత పరిషత్,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా లోని అమరావతి లోఈనెల 3, 4, 5 తేదీలలో జరుగనున్న అంతర్జాతీయ తెలుగు మహా సభలకు ఖమ్మం జిల్లా కామేపల్లి ప్రభుత్వ ప్రాథమి క ఆరోగ్య కేంద్రం లో ఫార్మసీ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న కొత్తపల్లి కృష్ణారా వు గురువారం ఆహ్వాన పత్రికను అందు కున్నారు.ఈ మూడు రోజులు జరుగనున్న తెలుగు సాంస్క ృతిక వేడుకలను ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు గజల్ మా స్ట్రో గజల్ శ్రీనివాస్,ఉపాధ్యక్షులు మేడి కొండ శ్రీనివాస్ చౌదరి,మరో ఉపాధ్యక్షు డు సహస్రావధాని కదిమెళ్ళ వరప్రసాద్ ఆధ్వర్యంలో జరుగనున్నవి.ఉభయ రా ష్ట్రాల ముఖ్య మంత్రులు,ఐదు రాష్ట్రాల గవర్నర్లు,మాజీ సుప్రీం కోర్టు న్యాయమూర్తి ఎన్.వి రమణ,మాజీ ఉపరాష్ట్రపతి వెంక య్య నాయుడు,చలన చిత్ర కవులు,చల న చిత్ర ప్రముఖులు,50 దేశాల తెలుగు సాహితీ వేత్తలు ప్రతినిధులుగా హాజరుకా నున్నారు.

## వీధి దీపాలు అమర్చిన మాణిక్యారం సర్పంచ్

*కారేపల్లి జనవరి 1 ప్రభాతవార్త*



సింగరేణి మండలం మాణిక్యారం సర్పంచ్ భూక్యా పద్మా వాచ్యా గురువారం గ్రామంలో వీధి దీపాలు అమర్చి, వెలుగులు నింపారు. ఈ సందర్భంగా సర్పంచ్ పద్మ మాట్లాడుతూ ముందుగా గ్రామ ప్రజలకు నూతన సంవత్స ర శుభాకాంక్షలు తెలిపారు. తాను సర్పంచ్ కాకముందు గ్రామంలో చాలాచోట్ల వీధి దీపాలు లేక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని, మూడు రోజులుగా అన్నిచోట్ల వీధి దీపాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా గ్రామం లోని సమస్యలు తీర్చడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో భూక్యా వాచ్యా, వార్డ్ సభ్యులు భూక్యా కోటయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది భూక్యా మధు ,బానోత్ కిరణ్, పోతర్ల మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ అవార్డు పొందిన బి పి యం

*కారేపల్లి జనవరి 1 ప్రభాత వార్త*

సింగరేణి కారేపల్లి మండలం మాణిక్యారం బిపిఎం (బ్రాంచ్ పోస్ట్ మాస్టర్) బూసరాజు రామకృష్ణ ఖమ్మం జిల్లా కలెక్టరేట్లో జరిగిన పోస్టల్ సమావేశంలో ఉమ్మడి ఖమ్మంజిల్లా పోస్టల్ సూపరిండెంట్ వీరభద్రస్వామి చేతుల మీదుగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగిగా అవార్డు (ప్రశంసా పత్రం) అందుకున్నారు. ఖమ్మం జిల్లాలో అత్యధిక లావాదేవీలు, ఖాతాలు తెరిచి అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను బెస్ట్ పెర్ఫార్మ్ అవార్డును బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ రామకృష్ణ అందుకున్నారు. కార్యక్రమంలో ఐపిపిబి బ్రాంచ్ మేనేజర్ఐపీఓ నరసంహ ,ఎం.ఓ లు ఎస్ వి రావు ,మల్లికార్జున్,గ్రామీణ డాక్ సేవకులు పాల్గొన్నారు. కాగా మాణిక్యారం గ్రామ ఖ్యాతిని జిల్లాస్థాయిలో గుర్తింపు పొందేలా చేసిన బిపిఎం రామకృష్ణను గ్రామస్తులు, మండల ప్రజలు, వివిధ పార్టీల నాయకులు అభినందించారు. రామకృష్ణ మున్ముందు ఇంకా ఎంతో ఎత్తుకు ఎదగాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షి ంచారు.



# కంది పూసింది.. కాసింది

**అసలు కథ అక్కడే ఆగింది**

**కౌంటర్ వేయటానికి**

**కార్యాలయంలో ఫైల్ కదలనంటోంది**

**తప్పుడు పట్టా రద్దు అడ్డుకుంటుంది ఎవరు...?**

**సమాచారం ఇచ్చిన అధికారులకు సరిచేయటంలో ఎదురవుతున్న ఇబ్బంది ఏమిటి**



పినపాక నియోజకవర్గ ప్రతినిధి, ప్రభాతవార్త

జనవరి 1కంది చేను పంట పూర్తి కాలం 6 నెలలు...ప్రభుత్వ భూమిలో కంది చేను వేసి కబ్జా చేశారని అధికారులు గుర్తించి 6 నెలలు గడిచి పోయాయి... ఈ గడువులో కంది పూసింది...కాసింది..కోతకు కూడా వచ్చింది..కబ్జాదారులు దర్జాగా కందుల అమ్ముకోవటానికి అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు.ఇంత జరుగుతున్నా ఏ అధికారి నుంచి కూడా చిన్న స్పందన కనిపించడం లేదు. కంది చేను కథ కంచికి చేరకుండా అడ్డుకుంటున్న పెద్దమనిషి ఎవరు అని మాత్రం ఇప్పుడు పలువురు చెవులు కొరుక్కుంటున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో కంది చేను కథ గా బాగా ప్రాచుర్యం లోకి వచ్చిన భూకబ్జా బాగోతం ఎటూ తేలడం లేదు. మండల పరిధిలోని సమితిసింగారం రెవిన్యూ గ్రామానికి చెందిన సర్వే నంబర్ 314 లో 4 ఎకరాల 6 గుంటల భూమిని ఓ ముఠా రెవిన్యూ రికార్డులు తారుమారు చేసి కొందరు వ్యక్తులు బినామీ పేరిట పట్టా హక్కులు పొంది భూమి మొత్తం కబ్జా చేశారు. మండల పరిధిలోని తోగ్గుడెం గ్రామానికి చెందిన కొమరం మంగయ్య భూమి హక్కులు కాజేసి తప్పుడు పట్టా పొందిన కబ్జాకోరులు ముత్యాలమ్మ నగర్ పంచాయితీ లో విలువైన భూమిలో జెండా పాతి గజాలెక్కన భూమి అమ్మి సొమ్ము చేసుకున్నారు. ఇప్పటికే రూ.1.5 కోట్ల మేర నగదు చేతులు మారినట్లు విశ్వసనీయంగా తెలిసింది. సమాచార హక్కు చట్టం ద్వారా సదరు భూమి కి చెందిన హక్కులు 314/140, 314/141, రెండు సర్వే నంబర్లు పక్కదారి పట్టాయని అధికారులు అధికారికంగా ధృవీకరించి ఇచ్చిన సమాచారానికి వారే కట్టుబడి పనిచేయలేని పరిస్థితి తాజాగా నెలకొంది. ఒకరికి చెందిన సర్వే నంబర్లు వేరే వారికి ఇచ్చేయబడ్డాయి ...రికార్డులు ట్యాంపరింగ్ గురయ్యాయి అని గుర్తించిన రెవిన్యూ అధికారులు అందుకు గల కారణాలు,తదుపరి పర్యవసానాలు లోతుగా అధ్యయనం చేయలేక పోతున్నారు. కబ్జా భూమిలో కంది చల్లెందుకు దుక్కిదున్ని న ట్రాక్టర్ ను అడ్డుకున్న రెవిన్యూ అధికారులు కేసులు పెట్టనూలేదు..భూమి స్వాధీన పరుచుకోనూ లేదు..కబ్జా చేసిన వారు కోర్టు కు వెళ్లారు కాబట్టి ఏమి చేయాలి అంటున్న అధికారులకు కౌంటర్ దాఖలు చేసి ప్రభుత్వ భూమిని కబ్జా చెర నుంచి విడిపించేందుకు చేస్తున్న ప్రయత్నాలు కూడా కనుచూపు మేర కనిపించడం లేదు. సమాచార హక్కు చట్టానికి బద్ధులై తప్పు జరిగినట్లు నిర్ధా రించడంలో కీలక ఆధారాలు గా ఉన్న కాగితాలు మొత్తం బయటకు ఇస్తూ కార్యాలయం గేటు దాటి కబ్జా భూమి వైపు కన్నెత్తి చూడటానికి సాహసం చేయటం లేదు. కంది పూసింది, కాసింది కోతకు కూడా వచ్చినా కార్యాలయంలో ఫైల్ మాత్రం కదలకుండా నిబ్బరంగా ఉండటంలో భరోసా ఏమిటి అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలి పోయింది. అధికారులని అడ్డుకుంటున్నారు.. సరే కోర్టు కు ఏమి చెపుతారు... అసలు పట్టాదారుడుకి న్యాయం ఎలా చేస్తారు... మా భూమిలో పంచాయతీ కార్యాలయం నిర్మిస్తున్నారు అనేది కబ్జాదారుల ఆరోపణ...అందుకు హైకోర్టు ఆదేశాలను బూచి గా చూపుతున్న కబ్జాదారుల కు అధికారుల వద్ద సమాధానం ఉండి మౌనంగా కాలం గడుపుతున్నారు. సర్వే నంబర్ లు 314/140,141 లు వారసత్వంగా నాకు చెందాల్సిన వి మా కుటుంబానికి సంబంధం లేని వ్యక్తి కి ఎలా పట్టా చేశారు అని ప్రశ్నిస్తున్న వ్యక్తిని ఎవరు మభ్య పెడుతున్నారు... ఎంతో విలువైన భూమిగా మూడు సార్లు అమ్మకానికి గురై వందలమంది ని నిట్టనిలువునా ముంచిన దొంగలకు అండగా నిలుస్తూ అధికారులను బెదిరిస్తున్న పెద్ద వారెవరు అన్న అంశం పెద్ద చర్చగా మారింది.

# టీజీ టెట్ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163బిఎన్ఎస్ఎస్ అమలు



**పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

జనవరి 3 నుండి జనవరి 20 వరకు ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని పరీక్ష కేంద్రాలలో నిర్వహించే టీజీ టెట్‌పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 7:30 గంటల నుండి సాయంత్రం 6:00 వరకు సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ యాక్ట్ 2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డీజేలతో ఊరేగింపులు, దర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరీక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు తో పాటు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# మణుగూరులో రోడ్డు భద్రత మాసోత్సవాలు

మణుగూరు, ప్రభాతవార్త జనవరి 01 :




మణుగూరు డిపోలో గురువారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాచలం ఎంవీఐ వెంకట పుల్లయ్య హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్లు సీట్ బెల్ట్ లు ప్రతి ఒక్కరూ ధరించాలనలన్నారు. ప్రతి డ్రైవర్ ఏకాగ్రతతో వాహనం నడపాలని, ముఖ్యంగా మద్యం సేవించి వాహనం నడపరాదన్నారు. ఇతరులతో సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపరాదన్నారు. డిఫెన్స్ డ్రైవింగ్ చేయాలని, డిఫెన్స్ డ్రైవింగ్ అంటే తనకు తాను రక్షి ంచుకుంటూ ఇతరులను రక్షి ంచుకుంటూ డ్రైవింగ్ చేయడమన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మణుగూరు డిపో మేనేజర్ శ్రీ శ్యాంసుందర్ మాట్లాడుతూ రహదారి భద్రత పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని,ఎదురుగా వచ్చు వాహనాలను పాదాచారులను గమనించి వాహనాలను నడపాలని కోరారు. ప్రతి ఒక్కరూ లైన్ డ్రైవింగ్ చేయాలన్నారు. ఆర్టీసీ డ్రైవర్లు అనునిత్యం శిక్షణ ఇవ్వబడుతున్నదని, ఆర్టీసీలో ప్రయాణం సురక్షి తం అని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో అధికారులు, ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**నూతన సంవత్సరపు వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



ఖమ్మం జనవరి 01, ప్రభాతవార్త :

నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో రెవెన్యూ, కలెక్టరేట్ సిబ్బంది, వివిధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. రెవెన్యూ సంఘం, ఇతర అధికారుల ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా కలెక్టర్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి టి.ఎన్.జి.ఓ., టి.జి.ఓ., తహసిల్దార్ సంఘం, పంచాయతీ కార్యదర్శుల సంఘాలకు చెందిన సంఘాల క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపడానికి వచ్చిన వివిధ వర్గాలకు చెందిన అధికారులు, సిబ్బంది నుంచి కలెక్టర్ కేవలం నోట్ బుక్స్, పెన్స్, చదువుకునే పిల్లలకు అవసరమయ్యే స్టేషనరీ వస్తువులు మాత్రమే తీసుకున్నారు. ఖమ్మం బాల సదనంకు చెందిన పిల్లలు, ఎస్సీ, బీసీ, మైనారిటీ గురుకులాల పిల్లలు జిల్లా కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పిల్లలు సొంతంగా తయారు చేసిన గ్రీటింగ్ కార్డులను కలెక్టర్ పరిశీలించి వారిని అభినందించారు.

అదనపు కలెక్టర్లు, డిఆర్ఓ, చాంబర్ ఆఫ్ కామర్స్ కమిటీ, బ్రహ్మకుమారీలు, జూబ్లీ క్లబ్ కమిటి, రైస్ మిల్స్ అసోసియేషన్, పోలీస్ శాఖ, ఉన్నతాధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కలెక్టర్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని, నూతనంగా ఎంపికైన సర్పంచులు, వార్డు సభ్యులు ఆధ్వర్యంలో గ్రామ పాలన బాగుండాలని, నూతన సంవత్సరంలో ఖమ్మం నగర వ్యాప్తంగా రోడ్డు పనులు, వివిధ అభివృద్ధి పనులు పూర్తి కావాలని, అభివృద్ధిలో దూసుకు పోవాలని అన్నారు. నూతన సంవత్సరంలో జిల్లా సర్వతోముఖాభివృద్ధితో ఆదర్శంగా నిలుస్తుందని కలెక్టర్ ఆకాంక్షించారు.